

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 3, ఏప్రిల్, 2023 — 16 పేజీలు


## విధి నిర్వహణలో భాగమే నా కర్తవ్యం



పాలాభిషేకాలు చేసి నన్ను దూరం చేయొద్దు
సామాన్యులకు అన్యాయం జరిగితే సహించలేను
వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

16లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 31
సహర్
ఉ॥ 04 : 43



# చల్లగరిగ మదిలో నాటు కుంది..



2 లో..

అవార్డు స్ఫూర్తి కలగాలి...
ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు ఘనంగా ఆత్మీయ సన్మాన సభ
ఊరు మేలు మరువను.
తరగతి గత, గ్రంథాలయంతో నేషనల్ అవార్డుకు.. చంద్రబోస్

**చిట్యాల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

ప్రముఖ సినీగేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల చంద్రబోస్‌కు ఆయన స్వగ్రామం చల్లగారిగలో ఘనంగా ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయిలో చల్లగరిగ గ్రామానికి గుర్తింపు తెచ్చిన చంద్రబోస్‌ను ఆ గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, సహచరులు, ప్రజాప్రతినిధులు చంద్రబోస్ మదిలో గుర్తుండేలా ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు.



# ప్రజాప్రతినిధులపై గురి!



2 లో..

ఏజెన్సీలోకి ప్రవేశించిన యాక్షన్ టీం
ములుగు జిల్లా సరిహద్దు, వాజేడు, ఏటూరునాగారం అడవుల్లో మకాం
జిల్లాలో హై అలర్ట్
ప్రధాన రహదారులపై ముమ్మరంగా వాహనాల తనిఖీలు
గ్రామాలను వదిలి పట్టణాలకు వెళ్ళాలని పలు పార్టీల నాయకులకు పోలీసుల హెచ్చరికలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీలో మళ్ళీ మావోయిస్టుల అలజడి కలకలం రేపుతుంది. యాక్షన్ టీం సభ్యులు గోదావరి దాటి వచ్చారని ఇంటెలిజెన్స్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. యాక్షన్ కమాండర్ భద్రు ఆధ్వర్యంలో టీం ప్రవేశించి టార్గెట్‌ల కోసం రిక్కి నిర్వహించినట్లు తెలుస్తుంది. ప్రజాప్రతినిధులపై గురి పెట్టినట్లు సమాచారం. ఏడాది కాలం పాటు, ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యాప్తంగా అలజడి సృష్టించారు.

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో బయటపడ్డ వర్గ విబేధాలు!

స్థానిక నాయకత్వం నన్ను విస్మరిస్తుంది..!!
సీఎం కేసీఆర్ ఆదేశాలు బేఖాతర్
2014-18 ఎన్నికల్లో మద్దతు చేశా
ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



2లో..

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**

ఆత్మీయ సమావేశాలకు తనకు సమాచారం లేదని, స్థానిక నాయకత్వం తనను విస్మరిస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సంచలన ఆరోపణలు చేశారు.

## ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు గడువు పెంపు

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జీవో 58,59 కింద నిరభ్యంతర ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఈనెల 30వ తేదీవరకు మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



16లో..







# చల్లగరిగ మదిలో నాటు కుంది...

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కార్యక్రమంలో తనకు ఆస్కార్ అవార్డు తెచ్చిపెట్టిన 'నాటు' పాట పాడి చంద్రబోస్ అందరిమదిని చూరగొన్నారు. మార్చి 12న లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ఆస్కార్ 95వ అకాడమీ అవార్డుల ప్రధానోత్సవాలలో ట్రిబుల్ ఆర్ సీనిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో పాట రచయిత చంద్రబోస్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో తన స్వగ్రామంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం గ్రామస్తులు, సహచరులు దావు వీరారెడ్డి, సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, అప్పల వెంకటరమణల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. తొలుత గ్రామానికి చెరుకున్న చంద్రబోస్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలి నుండి ఊరేగింపుగా స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ జరిగిన ఆత్మీయ సన్మాన సభలో హైదరాబాదులోని సహచర మిత్రులు, గ్రామానికి చెందిన వివిధ హోదాల్లో పని చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామాస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి చంద్రబోస్ దంపతులను శాలువాలు పూలమాలలె, బొకేలతో సన్మానించి మెమొటోలు అందజేశారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సన్మాన సభ ఋూధ్యాంతం ఆకట్టుకుంది. చంద్రబోస్ రాకతో గ్రామం కొత్త పుంతలు తొక్కింది. గ్రామస్తులు చూపిన అప్యాయత అనురాగలకు అధ్యుడైన చంద్రబోస్ మాట్లాడుతూ తనకు నడక నడత నేర్పిన స్వగ్రామాన్ని ఎన్నడు మరవబోనని చెప్పారు. తనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని స్పష్టం చేశారు. సుమారు 3600 పాటలకు గుర్తింపుగా ఆస్కార్ మూడున్నర కేజీలతోపాటు తాను 20కిలోల వివిధ రకాల అవార్డులను సొంతం చేసుకున్నట్లు చెప్పారు. సభలో తాను సాధించిన ఆస్కార్ జ్ఞాపికను చూపిస్తూ తాను సాధించిన ఆస్కార్ అవార్డును అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవన నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యాక్రమాలను చేపట్టినటు చెప్పారు. సహచరులు, ప్రజలు ప్రజాప్రతినిధులు చూపించిన ఆదరాభిమానాలను మరవబోనని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఆత్మీయ సన్మాన సభకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ అజ్మీర్ కిషన్ నాయక్, ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, సర్పంచ్ కర్రె మంజుల అశోక్‌రెడ్డి, గ్రామస్తులు సహచరులు పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు.






# పెంచిన ధరలను తగ్గించాలి

**దంతాలపల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

కేంద్రప్రభుత్వం పెంచిన టోల్గెట్, గ్యాస్, మందుల ధరలను వెంటనే తగ్గించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న డిమాండ్‌చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం అంతులేని ధరలను పెంచి నిరుపేదల నడ్డివిరుస్తుందని ధ్వజమెత్తారు. రోగం వస్తే మందులు కొనకుండా వాటి ధరలు కూడా పెంచడం అన్యాయం అన్నారు. పిల్లలు ఆడుకునే బొమ్మల దగ్గర నుండి మహిళలు అలంకరించుకునే బంగారం వరకు అన్నింటి ధరలు పెంచిందని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు అవుతున్నా పెట్రో ఉత్పత్తులపై 30లక్షల కోట్ల దాకా సామాన్యులపై అదనపు భారాన్ని మోపిందని ఆరోపించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా నాయకులు చిర్ర యాకయ్య, డివిజన్ కార్యదర్శి జాటోతు బిక్షపతి, పివైఎల్ఎస్ నాయకుడు ఎస్కే సహాజం, ఏఐఎంఎస్ నాయకలు సోమన్న, పిడిఎస్‌యు నాయకులు రాకేష్ పాల్గొన్నారు.



# యువకులు తీసుకున్న శిక్షణను మననం చేసుకుంటుండాలి

## -మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి హాజరైన డీడీ రమాదేవీ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు మెయిన్స్ పరీక్షల కొరకు ఇచ్చిన ఉచిత శిక్షణను ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఇక్కడ తీసుకున్న శిక్షణ మననం చేసుకుంటూ ఈ నెలలో జరిగే పోటీ పరీక్షలకు హాజరై తప్పనిసరిగా ఉద్యోగం సాధించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శిక్షణ తీసుకున్న అబ్యర్థులకు సూచించారు. ఆదివారం సాయంత్రం ఐటీడీఏ ప్రాంగణంలోని పిఎంఆర్‌సీ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు నిర్వహించిన మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశానుసారం గిరిజన విద్యార్థులు



తప్పనిసరిగా పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు సంపాదించాలని దృఢ సంకల్పంతో 60 రోజులపాటు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి, నిష్ణాతులైన ఫ్యాకల్టీలను నియమించి శిక్షణకు తగినట్టు అన్ని రకాల యూనిఫామ్‌తో పాటు, స్టడీ మెటిరీయల్ బూట్లు, సమయానుకూలంగా పౌష్టికారమైన ఆహారము, అందించి మీరు తీసుకుంటున్న శిక్షణ గురించి ఎప్పటికప్పడు తెలుసుకుంటూ, ఫ్యాకల్టీలకు సూచనలు ఇస్తూ, మీరు తప్పనిసరిగా ఉద్యోగాలు సాధించేలా తోడ్పాటు అందించిన నందున ఆయన నమ్మకాన్ని నిలబెట్టి ఉద్యోగాలు సాధించినప్పుడే పిఓకి మనం మంచి బహుమానం అందించినట్లు అవుతుందని, అందుకు తగినట్లు మీరు తీసుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని తప్పకుండా ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. శిక్షణ తీసుకున్నంత మాత్రాన ఇంతటితో మీ బాధ్యత తీరలేదని, మీరు తీసుకున్న శిక్షణ సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో పాల్గొని మంచిగా రాసి ఉద్యోగాలు సాధించినప్పుడే మీ తల్లిదండ్రులకు, మీ గ్రామాలకు మంచి పేరు ప్రతిష్టతులు తీసుకొని వచ్చిన వారు అవుతారని, అందుకు తగినట్లు మీరు తప్పనిసరిగా ఉద్యోగాలు సంపాదిస్తామని కంకణం కట్టుకొని ఉద్యోగం సాధించిన తర్వాతనే ఐటీడీఏకి వచ్చి అధికారులు అందరికి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. ఏసీఎమ్ఓ రమణయ్య, అసిస్టెంట్ ఏసీఎంఓ బావసింగ్, ఫ్యాకల్టీలు సతీష్, ఉపేందర్, విజయభాస్కర్, వేణు, అశోక్‌కుమార్, మోతిలాల్, వెంకన్న, రెడ్డి, శ్రీనివవాసరావు, పార్వతి, కృష్ణారావు, కల్తి వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు దొర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులపై గురి?

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు జిల్లాలోని వాజేడు, ఏటూరునాగారం ఏరియాలలోని అడవుల్లో మకాం వెయ్యగా ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు పక్కా సమాచారంతో మకాంను చుట్టుముట్టినట్లు తెలిసింది. ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు జరగడంతో మకాంను వదిలివేసి పారిపోయినట్లు తెలిసింది. పారిపోయిన యాక్షన్ టీం సభ్యుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రం నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లా సరిహద్దులోని వెంకటాపురం వరకు ప్రధాన రహదారులపై వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. అంతేకాకుండా ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా మరోవైపున వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలలోకి వచ్చి ప్రజలను కలుసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజేపీ నాయకులు జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే సీతక్క తాడ్వాయి మండలంలో పర్యటించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన నక్సలెట్లు రిక్కి నిర్వహించినట్లు సమాచారం తెలుస్తుంది. ఈ క్రమంలో యాక్షన్ టీం ఏజెన్సీ అడవుల్లోకి వచ్చినట్లు ఖచ్చితమైన సమాచారం తెలియడంతో అన్ని పోలీసు స్టేషన్‌లు అప్రమత్తం అయ్యాయి. పోలీసుల తనిఖీలు ముమ్మరం చేయడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, గ్రామాలను వదిలి పట్టణాలకు వెళ్ళాల్సిందిగా హెచ్చరించారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొనడంతో భయం గుప్పిట్లో ఏజెన్సీ ప్రజలు ఉన్నారు. పోలీసు అధికారులు యాక్షన్ టీం సభ్యులు ఏజెన్సీలోకి వచ్చారని తెలియడంతో యాక్షన్ టీం సభ్యుల ఫోటోలను వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, పసరా, ములుగు, మంగపేట మండలాల పరిధిలో వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. వీళ్ళ ఆచూకీ చెప్పినట్లు అయితే పెద్ద ఎత్తున పారితోశికం ఇస్తామని, ఈ సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని తెలుపుతున్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో బయటపడ్డ వర్గ విబేధాలు!

ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి గృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియంశ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ.16.86లక్షల విలువైన చెక్కులను కడియం శ్రీహరి పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నిరుపేదలకు సీఎంఆర్ఎస్ గొప్పవరం లాంటిదన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలుకావడం కావడం లేదని తెలిపారు.

**బయటపడ్డ వర్గవిబేధాలు..:**

సీఎంకేసీఆర్ సూచనలతో స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని వాటికి తనకు సమాచారం లేదని అన్నారు. 2014-18ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున బీఫామ్ తీసుకున్న స్థానిక ఎమ్మెల్యేకు సీఎం ఆదేశాల మేరకు తాను మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక నాయకత్వం తనను విమర్శించిందని, దానికికారణాలు తెలియడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డిదగ్గర పైసా తీసుకోకుండా తనసొంతడబ్బులు ఖర్చుచేస్తూ ఆయన గెలుపుకొరకు ప్రచారం చేయడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అందరిని కలుపుకుని ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని చెబితే ఆయన మాటను బేఖాతరు చేస్తు స్థానిక నాయకత్వం తనను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు తనవెంటే ఉన్నారని ఈ విషయం ఇటీవల సోడషపల్లిలోజరిగిన సమావేశంలో అందరికి తెలిసిందేనని తెలిపారు. తాను కేసీఆర్ వెంటే ఉంటానని ఆయన ఆదేశానుసారం పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాని, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, రజాక్, యాదవ్, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, బూర్ల శంకర్, గాదెపాక సుధాకర్, నాగరబోయినయాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# శ్రామిక రాజ్య స్థాపననే పాపన్నకు ఇచ్చే నిజమైన నివాళి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
శ్రమజీవుల శ్రామిక రాజ్య స్థాపననే సర్దార్ సర్వాయి పాప్నకు మనమిచ్చే నిజమైన నివాళి అని కల్లుగీతా కార్మిక సంఘం మలుగు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో రాంపూర్ తాళ్ల మండువ తాటి వనంలో కంఠమేశ్వర ఆలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక సామాన్యమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్య స్థాపన చేశాడు. గోల్కొండ కోటని జయించి పరిపాలన సాగించాడు. మంచి పరిపాలన దక్షుడిగా చరిత్రలో నిలిచాడు. కుల, మత భేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయాడు. గ్రామీణ దేవతలను ఆరాధించాడు. అందుకే పాపన్న స్ఫూర్తితో నేటితరం పనిచేయాలని, శ్రామిక రాజ్యం కోసం పోరాడాలన్నారు. మత సామరస్యం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. సర్దార్ సార్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించడమే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అన్నారు. ఒక సామాన్యమైన వాడు కూడా



రాజ్యాన్ని ఏలవచ్చని ఆచరణలో నిరూపించిన దీశాలి సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కన్వీనర్ జక్కు రణదీప్ గౌడ్, బొమ్మగోని షణ్ముఖ్ గౌడ్, పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, బొమ్మగోని చరణ్‌తేజ్ గౌడ్, జక్కు బిక్షపతి గౌడ్, జక్కు మొగిలి గౌడ్, బొమ్మగోని జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

### గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన బహుజన యోధుడు తొలితరం బహుజన బిడ్డా

### వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎస్.లక్ష్మణ్



**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**
శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని సంక్షేమ భవన్ లో ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎస్. లక్ష్మణ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలతో మిత్ర గణంతో మొగలు సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపైన బహుజన జెండా ఎగురవేసి 7 నెలలు పాలించిన తొలితరం బహుజన బిడ్డ సర్ధార్ పాపన్న అని ఆయన తెలిపారు. 30 సంవత్సరాలు సొంత రాజ్యాన్ని పాలించిన తెలంగాణ బహుజన ముద్దు బిడ్డ అని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గుండెబోయిన రవి గౌడ్, గౌడ సంఘం నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ముంజాల

**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**



గౌడ జేఏసి ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల భిక్షపతిని ములుగు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గౌడ జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు ఒడ రాజు పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలిసి పరామరి ్శంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతిని గౌడ జేఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో బిక్షపతిని అరెస్టు చేయడం బాధాకరమని ఆయన అన్నారు.

## కుక్కకాటుతో బాలుడికి తీవ్రగాయాలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిదిలోని రాగంపేట గ్రామంలో ఆదివారం ఉదయం బాలుడిని వీది కుక్క కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ మేరకు మడుపు శ్రీనివాస్ కుమారుడు రవితేజ వారి ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా కుక్క కరిచింది. దీనితో బాలుడు కేకలు వేయడంతోబాలుని తల్లి ఇంటి నుండి బయటకు వచ్చి కుక్కను తరిమి కొడుకును రక్షించుకుంది. వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకునివెళ్లి చికిత్స ను అందించారు. ఈ సందర్బంగా ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువ అవుతుందని అధికారులకు, ప్రజలకు ఎన్నిసార్లు విన్నవించిన జిల్లా అధికార యాంత్రంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధులకు, పిల్లలకు కుక్కల బెడద ప్రమాదకరంగా ఉందని అన్నారు. తక్షణమే కుక్కల బెడదను నివారించకుంటే అందోళన చెస్తామని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికున్ని పరామార్శించిన ప్రజాసంఘాల నాయకులు

**మంథని రూరల్ – ప్రభాతవార్త**
మండలంలోని గద్దలపల్లి గ్రామానికి చెందిన తన్నీరు రమేశ్ భవననిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్న ప్రదేశంలో ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆదివారం ప్రజాసంఘాల నాయకులు అతన్ని పరామార్శించారు. ఈ సందర్బంగా కార్మికుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పనిచేస్తున్న స్థలంలో ప్రమాదం జరిగి కాలు విరగటంతో లేబర్ అధికారులు స్పందించి ప్రమాద భీమా ఇన్సు రెన్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిదంగా ఇంటినిర్మాణం కోసం పనిచేయించుకుంటున్న ఇంటి యజమాని స్పందించి మానవతా ధృక్పంథంలో నష్టపరిహారం చెలి ్లంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదరి ్శ గొర్రెంకల సురేశ్, నాయకులు ఏల్పుల సురేశ్, అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## డిసీఎం వ్యాన్ తాకి దామేర గ్రామ నివాసి మృతి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 02:**
మండలములోని దామెర గ్రామానికి చెందిన సాతురి రాజేందర్ 46 శనివారం ఉదయం 11గంటల మధ్యలో తన అత్తగారి ఇంటికి హాసన్ పర్తి మండలములోని పైడి పల్లికి వెళ్తున్న క్రమములో రింగ్ రోడ్ హైవేపై ఎదురుగా వస్తున్న డిసిఎం తాకగా ప్రమాద వశాత్తూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రాజేందర్ గ్రామములో అందరితో కలిసి మెలిసి ఉండడంలో మృతి చెందిన విషయాన్ని హితులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ అతని జ్ఞాపకాలను తలచుకొంటూ శోక సముద్రంలో మునిగారు. రాజేందర్ కు ముగ్గురు కూతుర్లు ఉండగా ఇద్దరు కూతుర్ల వివాహం చేయగా పెద్ద కూతురు మానసిక వికలాంగురాలు భార్య భర్తలు రోజువారీ కూలి చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరు అతి పేదరికంలో ఉండగా ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు తెలిపారు.

## కంఠమహేశ్వర వేడుకల్లో గోగుల



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
బిజెపి నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గౌడ కులస్తులు శ్రీ కంఠమహేశ్వరస్వామి వేడుకలను గత ఐదు రోజుల నుండి కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం రాత్రి కంఠమహేశ్వరస్వామి, రేణుకఎల్లమ్మతల్లి బోనాల సమర్పణ చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి గౌడకులస్తులతో వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే స్వామివారి దేవెనలతో గౌడ కులస్తులంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు. అలాగే స్థానిక గౌడ కులస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి నరేందర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు ఈదునూరి విజేందర్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి విజేందర్, గొల్లపల్లి నగేష్, మంద యాకయ్య, డైరెక్టర్లు గుల్లపల్లి రాకేష్, మడ్డి కుమారస్వామి, ఊడ్గుల శ్రీను, ఊడ్గుల ఐలయ్య, మొగిళి, కొయ్యడి కిట్టు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన మొగుళ్ల



**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో భాషబోయిన కొమురయ్య ఇటీవల మృతి చెందగా ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొయ్యల రమేష్ తో కలిసి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మానసిక వికలాం గుడైన కొమురయ్య కుమారుడు దేవెందర్ అతని గురువు భద్రయ్య సారును చూడగానే ఎంతో ఎమోషన్ అయ్యాడు. దేవెందర్‌ను దగ్గరకు తీసుకొని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, ఆర్థిక సహాయం చేశారు. ఫోన్‌లో అధికారులతో ఆయన మాట్లాడుతూ మృతుని తల్లికి వృద్ధాప్య పెన్షన్, భార్యకు వితంతు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం భాషబోయిన చిన్న స్వామి, కొడారి సమ్మయ్య, భాషబోయిన పెద్ద స్వామి, కొడారి మల్లేష్, భాషబోయిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## అభాగ్యులకు ఆర్ఎంపి జనార్ధన్ చేయూత

మహముత్తారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని బొగ్గులపల్లి గ్రామంలోని వృద్ధులకు, అందులకు ఆదివారం ఆర్ఎంపి వైద్యులు జనార్ధన్ అరటి పండ్లను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. వేసవికాలంలో తనవంతుగా సేవ చేయాలనే తపనతో పేద ప్రజలకు గత కొన్నాళ్లుగా జనార్ధన్ ఇలాంటి స్వచ్ఛంధ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి అభిమానాలను చురగొంటున్నారు. అదేవిధంగా కంటి సమస్యతో బాధపడుతున్న వృద్ధురాలుకు మానవతా ధృక్పతంతో వైద్యం చేస్తున్నట్లు జనార్ధన్ వెల్లడించారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మహముత్తారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ములుగులో జరుగుతున్న బిజేపి సభను ఎమ్మార్పిఎస్ నాయకులు అడ్డుకుంటారనే సమాచారంతో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎమ్మార్పిఎస్ నాయకులు ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, బిజేపి ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నినాదించారు. మారుపాక లచ్చయ్య, గంధం వెంకటయ్య, రామిళ్ల సురేష్, ఆత్కూరి భాస్కర్, పంగ సురేష్, సురేందర్, మంతెన సదువలి తదితరులు ఉన్నారు.

## ముందస్తు అరెస్టులు హేయమైన చర్య

**-ఎమ్మెస్పీ ఇంచార్జ్ చంద్రగిరి అశోక్**

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ముందస్టు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని ఎమ్మెస్పీ కాటారం మండల ఇంచార్జ చంద్రగిరి అశోక్ అన్నారు. ములుగు జిల్లాలో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పర్యటను నేపథ్యంలో అడ్డుకుంటారని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. అరెస్ట్ అయినా వారిలో వారితో పాటు మంతెన చిరంజీవి, చిట్యాల సమ్మయ్య, బొడ్డు ఆశయ్య, బొడ్డు రాజబాబు, ఆత్కూరి శంకర్, సీనీయర్ నాయకులు తదితరులు ఉన్నారు.



# రాబోయే ఎన్నికల్లో బిజేపికి తగిన బుద్ధి చెప్పాలి

**-రాహూల్ గాంధీని ఎదుర్కోలేకనే ప్రధాని మోడీ కుట్ర**

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య**

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆదివారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీని ఎదుర్కోలేకనే ప్రధాని మోడీ కుట్ర చేశారని అన్నారు. కన్యకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రను దేశ ప్రజలు రాహూల్ గాంధీకి బ్రహ్మరథన పట్టడం జరిగిందని దీన్ని ఒర్వలేకనే మోడీ రాహూల్ గాంధీపై కక్ష్య సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. రాహూల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి గుజరాత్ సూరత్ కోర్టులో రెండు సంవత్సరాలు జైలు శిక్షపడేలా చేయాలని కుట్ర పన్నుతున్నరన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పులోనే హైకోర్టుకు వెళ్లడానికి నెల రోజుల సమయం ఇచ్చినప్పటికీ లోక్ సభ స్పీకర్ నెల రోజులు ఆగకుండా రాజ్యాంగ స్పూర్తిని పరిగణలోకి తీసుకోకుండా పార్లమెంట్ నుంచి బహిష్కరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజా స్వామ్యాన్ని కాఆపడాలని గొంతెత్తి మాట్లాడుతున్న అసలు సిసలైన ప్రజాస్వామ్యవాది రాహూల్ గాంధీ అని వారి వెంట నిలబడతామని అన్నారు. రాహూల్ గాంధీపై బిజేపి మంత్రులు దాడి చేశారని, స్పీకర్‌కు లిఖిత పూర్వక అభ్యర్థనతో సహ మూడు అభ్యర్థనలు ఉన్నప్పటికీ పార్లమెంటులో మాట్లాడే అవకాశాన్ని నిరాకరించారన్నారు. ఆదానీతో తన సంబంధాన్ని మరింత బహిర్గతం చేయడం మోడీకి ఇష్టం లేదని ఇది స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చీమల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, ఎంపిటీసీ రూప-ఓంసింగ్, సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఆదివారంపేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, మంత్రి రాజు, మంత్రి బాబు, మంత్రి ప్రభాకర్, మంత్రి నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతిపరులకు ఆశ్రయం కల్పించవద్దు

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**-అటవీ గ్రామాల్లో కొనసాగుతున్న విస్తృత తనిఖీలు**

మహముత్తారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త





మావోయిస్టు సానుభూతిపరుల కార్యకలాపాలు అటవీ గ్రామాల్లో కొనసాగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు విస్తృత తనిఖీలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్నట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు తెలిపారు. ఈమేరకు ఆదివారం మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్‌తో కలిసి సిఐ రంజిత్ రావు కనుకునూర్, నిమ్మగూడెం గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. నిమ్మగూడెం గ్రామంలో సిఐ రంజిత్ రావు వాహన తనిఖీలు చేపట్టి వారి వద్ద నుండి పూర్తి వివరాలు సేకరించారు. ఈసందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ..గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా అగుపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అదేవిధంగా తగిన బహుమతిని సైతం అందివ్వనున్నట్లు సిఐ తెలిపారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న మావోయిస్టు సానుభూతి పరులకు ఆశ్రయం కల్పించి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా గ్రామాల్లో సహకరాం అందించాలని ఒత్తిడి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేసి వారి గ్రామాల అభివృద్ధికి, ఆప్రాంత ప్రజల శ్రేయస్సుకు పాటుపడిన వారు అవుతారని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు, మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్‌లతో పాటు సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# దేశప్రజలను ద్రోహం చేస్తున్న బీజేపీని గద్దె దించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

జూలూరుపాడు, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:

దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి దేశ ప్రజలను ద్రోహం చేస్తున్న బీజేపీని గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. ఎనినకల హామీలు అమలు చేసి కేసీఆర్ తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని హితవు పలికారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... పాలకులను ప్రశ్నించేందుకు ఈ నెల 14 నుంచి సీపీఐ ప్రజా చైతన్య యాత్రలు జరగనున్నాయని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణఅమే ఆదుకోవాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో రైతు ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయాడని, తక్షనమే ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి నష్టాన్ని అంచనా వేయించి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్ర నరేంద్రకుమార్, నాగుల్‌మీరా, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, మధు, ఎల్లంకి మధు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీమారంలోని డీవీఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలాటం ఆడి, డప్పు కొట్టి సందడి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ గారే శ్రీరామ రక్ష అని



అన్నారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసిఆర్ అని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నాని వెల్లడించారు. 55వ డివిజన్ భీమారంలో 38 కోట్లతో అభివృద్ధి పనులను చేపటినట్లు తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తల కృషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. ఇతర రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలకే పకులాడుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికీ మరో సారి కేసిఆర్ నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత, వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తు గడువు పెంపు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



జీవో 58, 59ల కింద నిరభ్యంతర అక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 30వ తేది వరకు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఒక ప్రకటణలో తెలిపారు. జీవో 58, 59ల కింద ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న నివాసిత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఇప్పటి వరకు 2014 జూన్ 2 కటాఫ్ తేది ఉండగా, దానిని ఇప్పుడు 2020 జూన్ 2 వరకు పొడిస్తూ ప్రభుత్వం గత మార్చి 17న జీవో 29ని జారీ చేసిందన్నారు. ప్లాట్ల క్రమబద్ధీకరణకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 30వ తేది వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు మీ- సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడిచారు.

## ఈ నెల 14 నుంచి మే 14 వరకు జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

సుజాతనగర్, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:



ఈ నెల 14వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు జిల్లాలో ప్రజా చైతన్య యాత్రను చేపట్టామని, యాత్ర విజయవంతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం సుజాతనగర్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశభక్తి పేరుతో గద్దె ఎక్కిన బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాలను ఎండగట్టడం కోసం ఈ నెల 14 నుంచి ప్రజా చైతన్య యాత్ర జరుపుతున్నామని, ప్రతీ ఇంటికి బీజేపీ అనుసరిస్తున్న విధివిధానాలను సీపీఐ తీసుకెళ్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని, ఇంటి నిర్మాణం కోసం వెంటనే మూడు లక్షలు రూపాయలు మంజూరు చేయాలని అన్నారు. జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, వేల్పుల భాస్కర్, కొమారి కృష్ణ, వీర్ల మల్లేష్, భాగం కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, కున్సోత్ శంకర్, భూక్యా తేజ, దొడ్డ వెంకన్న, దొంతుల రాజా, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా హాకీని ఆదరించాలి: కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం స్పోర్ట్స్, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:



జాతీయ క్రీడ హాకీని అందరూ ఆదరించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెంలోని యువతను క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు, వారికి క్రీడా సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజీవ్‌పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ కోర్టులో జిల్లా హాకీ అసోసియేసన్ ఆధ్వర్యంలో జిల్లా హాకీ లీగ్ పోటీలు ప్రారంభం సందర్భంగా మాట్లాడారు. యువతను క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు అన్ని విధాలా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇందుకుగాను ప్రగతిమైదానంలో రూ.40 లక్షల వ్యయంతో ఫుట్‌బాల్, సుమారు రూ.30 లక్షల వ్యయంతో బాస్కెట్‌బాల్ కోర్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ కార్యదర్శి భట్టు ప్రేంకుమార్, కోచ్ ఇమాంలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో పాత పెన్షన్ సాధన ర్యాలీ

పాల్వంచ, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:

పెన్షన్ ఉద్యోగుల రాజ్యాంగ హక్కు అది సాధించే వరకు పోరాటం ఆగదని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... గతంలో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా సీపీఎస్ ఉద్యోగులకు గ్యాట్రుటీ, ఫ్యామిలీ పెన్షన్ వచ్చాయని, రాబోయే సాధారణ ఎన్నికల్లోపు సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాజశేఖర్, నాగు నాయక్, పూర్ణ, సురేష్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రామకృష్ణ, రమణ, ప్రభాకర్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారించాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:

మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐతో విచారించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వాస్త అవాస్తవాలను నిగ్గుతేల్చాలని, మూడు సంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి పనులు, ఇతర కోట్లాది రూపాయల ఖర్చులపై కమీషన్లపై విచారించాలని, రూ.150 కోట్ల అభివృదినద పనులను 36 వార్డులక సమానంగా కేటాయించాలని అన్నారు. కూలీలైన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని పై విషయాలను ప్రస్తావించారు. హరితహారం మొక్కలు కొనుగోలు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, వెహికిల్ కొనుగోలు, వివిధ రకాల రిపేర్లు, కిన్నెరసాని పైన్‌లైన్ల రిపేర్లు, డీజిల్ కొనుగోళ్లు, క్రికెట్ మ్యాచ్‌లు, బతుకమ్మ ఇతర పండుగలకు కోట్లాది రూపాయలు కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. జమలయ్య, బుచ్చి రాములు, రవీందర్, గడ్డం రాజయ్య, ఖాదర్, సత్యనారాయణ, శంకర్, మోహన్, రఘు, నారాయణలు పాల్గొన్నారు.




## బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతి కార్యక్రమంను కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి జడ్పిచైర్మన్, కూడా చైర్మన్ కుల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పపన్న కిలాసాపూర్ కోటను కేంద్రంగా చేసుకొని నాటి మొగల్ రాజుల అరాచకాలపై దండెత్తిని మహావీరుదని కొనియాడారు. పాపన్న ధైర్యం పరాక్రమానికి ప్రతీక అని అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులపై పాపన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆయనకు తగిన గౌరవం ఇస్తోందని అన్నారు.

## బిజెపిలోకి పలువురి చేరిక

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



పట్టణంలోని 62వ డివిజన్ కాజిపేట సోమిడి ప్రాంతంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చిర నర్సింగ్‌గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్‌కి చెందిన బొల్లు చంద్రయ్య, బొల్లు శ్రీనివాస్, గుర్రపు రమేష్, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సమక్షంలో బిజెపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా బిజెపిలోకి ఆహ్వానించారు.

## ఆరె సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడికి సీతక్క పరామర్శ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరలోనే తన ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతుందని ధైర్యంగా ఉండాలని ఆమె మనోధైర్యం కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీలో ఉన్నత భవిష్యత్: ఎమ్మెల్యే

**ఖానాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

క్రమశిక్షణ కలిగి కాంట్రవర్సీలకు దూరం ఉన్న నాయకులకు కార్యకర్తలకి బీఆర్ఎస్ పార్టీలో ఉన్నత భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలంతా మన పార్టీకి పట్టుకొమ్మల్లాంటి వారు అని మనం అంతా ఒక కుటుంబ సభ్యుల్లా మెలగాలని ఏ గ్రామంలో కూడా గ్రూపు రాజకీయాలకు తావు ఇవ్వకుండా పార్టీ భలోపేతానికి పార్టీ తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికే ధాన్య గారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు చింతకి గోదారమ్మను తీసుకురావడంతోనే నా జన్మ ధన్యం అయిందని అన్నారు. పాఖాల, రామప్ప పైప్‌లైన్ పనులు మొదలు పెట్టినప్పుడు ఎంతో మంది ఈ పరి పూర్తి కాదు మీ వళ్ల కాదు అని నిరుత్సాహ పరిచినా కూడా నియోజకవర్గ ప్రజలు రైతులు



ఆశిస్సులతోనే ఈ పని పూర్తి చేసి ఎగతాలి చేసిన వాళ్ల నోళ్ల మూయించారని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నాపై ఇలానే ఉంటే నియోజకవర్గాన్ని మరింతలా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ రోజు పాఖాల సరస్సు రెండు పంటలకు పూర్తి విస్తీర్ణంలో నీరందిస్తున్నామంటే దాని వెనుక ఎంతో కష్టం దాగి ఉందని అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చాము కాబట్టే రైతుల బాదలు అర్థం చేసుకుంటున్నానని ఏ రైతన్నకైనా కష్టం వచ్చినా కూడా నా ఇంట్లో కష్టం వచ్చినట్లు భావించి రైతులకు అండగా ఉంటున్నానని అన్నారు. వ్యవసాయ అభివృద్ధి కొరకు పాడిగేదెల పంపిణి విద్యుత్ సిబ్సిడీ మోటర్లు ఇలా ఎన్నో రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని చేరని గడపే లేదంటూ ఎమ్మెల్యే అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మౌళిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఆధునిక వ్యవసాయం కోసం లాభదాయకమైన పంటలు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులతో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు అర్ధమయ్యే విధంగా వివరించాలని యూత్ కమిటీలను మరింతగా భలోపేతం చేయాలని అన్నారు. చేరికలపై దృష్టి సారించాలని మండల నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పీటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, ఎంపిటిసిలు సర్పంచ్‌లు, రైతు సమన్వయ కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



**నెక్కొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. గులాబీ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం అన్ని విధాల అభిశృద్ధి చెందుతున్న తరుణంలో అనేక రకాల ప్రభుత్వ పథకాల ద్వారా స్వయంగా లబ్ధి పొందుతూ, వేరే పార్టీలో కొనసాగడం సరైన నిర్ణయం కాదని భావించి నేడు బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. నేడు కాంగ్రెస్ పార్టీని వీడి క్రియాశీలక సభ్యులు కుల్ల సంతోష్, కొరడుకంటి రవి, కేసరాతు సురేష్, కంజర్ల రమ, పొలిపాక మరియమ్మ, చిన్నబోయిన అశోక్, పరిజాల హరీష్, ఎస్కే పాషా, ఒరుగంటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# తొలిదశ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

తొలిదశ దళిత బహుజన వీరుడు చత్రపతి సమకూలి కథ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారంపట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్313 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు నిజాం ప్రభుత్వంపై బడుగు బలహీణ వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు 32 కోటలను జయించి రాజ్యాధికారాన్ని చేపట్టిన భారతదేశపు



తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వంతో కీర్తించబడి ఆయన చరిత్ర విగ్రహాన్ని లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో భద్రపరచడం జరిగిందన్నారు. పాపన్నగౌడ్ సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కాశ్య విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్యగౌడ్, విగ్రహ కమిటీ అధ్యక్షులు సోల్తి సారయ్యగౌడ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, విగ్రహ కమిటీ కోశాధికారి ఊడుగుల శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, మాచర్ల ఐలుమల్లుగౌడ్, శీలం వీరన్నగౌడ్, గొడిశాల సదానందంగౌడ్, గంపరాజేశ్వర్‌గౌడ్, పంజాల వెంకట్‌గౌట్, గండి సంతోష్‌గౌడ్, పుల్లూరి స్వామిగౌడ్, సోల్తి సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దొంతి

**నెక్కొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంకల చంద్రమౌళి వయసు(60) సంవత్సరాలు అనారోగ్యంతో మృతిచెందగా వారి దశ దిన కర్మకి ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కానంరగెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబీసీ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, బండి శివకుమార్, మదటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కవిరాజ్ కోటగిరి సాంబయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా ముగిసిన కంఠమహేశ్వరస్వామి వేడుకలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చేపట్టిన కంఠమహేశ్వర స్వామి ఉత్సవ వేడుకలు ఎంతో వైభవంగా ముగిసాయి. గౌడ కులస్తుల ఆరధ్య దైవ్యమైన కంఠమహేశ్వర స్వామి ఉత్సవ వేడుకలు గత ఐదు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గౌడ కులస్తులు చివరి రోజు శనివారం రాత్రి బోనాల చెల్లింపుతో ముగింపు వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ మేరకు గౌడ కులస్తులు కుటుంబ సపరివార సమేతంగా భోనాలతో తరలివెళ్లారు. డప్పు చప్పుల్లు బ్యాండు మేళాలు, నృత్యాలతో సందడి చేశారు. వారంతా వనం సమీపంలో ఉన్నటువంటి కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరుకొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన వారి కోరికలు తీర్చే తమ కులదైవమైన ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గుల్లపెల్లి రమేష్, దొమ్మాటి కార్తిక్, అధ్యక్షుడు గుల్లపల్లి విజేందర్, గుల్లపెల్లి మధు, రాజేంద్ర ప్రసాద్, మడ్డి కుమార్, మల్లేష్, వినయ్, ప్రశాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో మట్టల వేడుకలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మట్టల ఆదివారపు వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన క్రైస్తవులు స్థానిక చర్చి వద్ద ప్రదక్షిణ చేపట్టారు. క్రైస్తవ మతస్తులు పూలతో అలంకరించిన ఈత మట్టలను చేతిలో పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు పొడవున యేసు ప్రభును స్మరించుకుంటూ క్రైస్తవ గీతాలు ఆలపించారు. అనంతరం స్థానిక సిఎస్ఐ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సదర్భంగా మతగురువు భక్తులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెవ.ఇ.సహోదర్, ఇ.స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌పాల్‌గౌడ్, పాస్టేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హానూక్, రంజీత్, గాండ్ల మంజుల, ఆకుల సుభాషిణి, పెద్దలు సాంబయ్య, కన్నం భాస్కర్, కందిక సునిల్, పెంతల శ్రీనివాస్, నవీన్, జన్ను రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

**నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



ఈ నెల 1 నుండి 4 వరకు మహనీయల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని బిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి రాపర్తి జగన్నాథం అన్నారు. ఆదివారందళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని నర్సంపేట నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగశక్తి బిక్షపతి, లావుడ్య దేవిసింగ్, గంజి రాజశేఖర్, గండికోట సమ్మక్క, ఎం.పండరిసింగ్, అలనం రాజక్క, రాపోలు వెంకటయ్య, కోడూరు జ్యోతి బాదావత్ సక్కు, కోమల, రాసమ్మల నర్సమ్మ నిమ్మల సంధ్య, సొప్పరి పద్మ, గనిపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**



**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో ఇటీవల వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న మిర్చి తోటలను ఆయన ఆదివారం ఆయన పరిశీలించారు. రైతులతో, కూలీలతో మాట్లాడి పంట దిగుబడి, నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడం బాధాకరమని తెలిపారు. వర్షం కారణంగా పంటలు తడిచిపోవడంతో వైరస్ సోకి తెగుళ్ల బారిన పడుతున్నాయని రైతుల ఆవేదన చెందారు. సుమారు 100 ఎకరాలు పంట నష్టం జరిగిందని, అధికారులు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకొని అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మిర్చి తోటలను పరిశీలించిన వారిలో గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో పాటు రైతులు దేవరనేని స్వామి రావు, దుగ్యాల సలేంద్రం రావు, శ్రీరాముల రమేష్, వాంకుడోత్ దస్రూ, పోరిక నర్స య్య, కన్నెబోయిన రాజు, ఎంపీటీసీ దేవరనేని స్వామి రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు అమర్ సింగ్, మండల మైనార్టీ అధ్యక్షులు రాజా హుసే ్న న్, సీనియర్ లు లియాకత్ అలి, అజార్, సదర్ లాల్, గుండాల భాస్కర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల కోరల్లో జీసీసీ పెట్రోల్ బంక్

**-ఫిల్లింగ్ స్టేషన్‌లో జనరేటర్, లావాదేవీలు ఏర్పాటు చేయాలి**

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :** మండలంలోని ముప్పనపల్లి గ్రామంలో ఉన్న (జీసీసీ) ప్రభుత్వ గిరిజన కో.ఆపరేటవ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంక్‌తో ప్రజలు నిత్యం సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఏజెన్సీ మండలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా స్థాయి అధికారులు అష్టకష్టాలు పడి రూ.10లక్షలు ఖర్చు పెట్టి పెట్రోల్ బంక్ నిర్మించారు. కానీ అదే అధికారులు పట్టించుకోకపోవడం వలన బంక్‌లో కనీస వసతులు కరువయ్యారు. బంక్‌లో పెట్రోల్, డీజిల్ అనునిత్యం ఉండడం లేదని, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, దీంతో మండల ప్రజలు బ్లాక్ మార్కెట్‌లో రూ.20 నుండి రూ.30 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తుందని, మండలంలో బంక్‌లో పెట్రోల్ ఉండకుండా బ్లాక్ మార్కెట్‌లో ఉండుట ఏంటని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో దృష్టి సారించి పెట్రోల్, బ్లాక్ మార్కెట్‌కి వెళ్ళకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ ఏర్పాటు చేయాలి**

పెట్రోల్ వినియోగదారులు బంక్ వద్దకు పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చిన సమయంలో కరెంటు లేకపోవడం వలన, బంక్ వద్ద జనరేటర్ సౌకర్యం లేకపోవడం వలన మండల ప్రజలు గంటల తరబడి వేసి చూడాల్సి న దుస్థితి పెట్రోల్ బంక్ వద్ద ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి



ప్రభుత్వ గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ వద్ద జనరేటర్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

**-డిజిటల్ లావాదేవీలు ఏర్పాటు చేయాలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ ఇండియా దిశగా వెళుతుంటే ప్రభుత్వ రంగ సంస్థ అయిన గిరిజన కో.ఆపరేటవ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ పెట్రోల్‌బంక్‌లో ఫోన్ పే, గూగుల్ పే, పేటియం లాంటి డిజిటల్ లావాదేవీల సౌకర్యం లేకపోవడం , మండలంలో ప్రజలకు ఇబ్బందిగా మారింది. కావున డిజిటల్ లావాదీవలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగుపైడి**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** ములుగు బిజేపీ సభకు అంతరాయం కలిగిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగుపైడ అన్నారు. ఆదివారం మండలంలోని పసరా పోలీసుస్టేషన్ నుండి చరవాణిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ పర్యటనలు ఎక్కడ అడ్డుకుంటామోనని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి నమ్మక ద్రోహం చేసిన బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ఖచ్చితంగా బుద్ధిచెపుతామని, మా చిరకాల ఆంకాక్ష ఏబీసీడీ వర్గీకరణ,



పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టేంత వరకు ఈ న్యాయమైన సామాజిక ఉద్యమాలను ఎవ్వరూ ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో చీరాల బలరాం, ములుగు జిల్లా ఎంఎస్ఎఫ్ కన్వీనర్ తోకల రాంబాబు, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లెపల్లి రమేష్, మడికొండ రమేష్‌లు ఉన్నారు.

# పసరాలో విద్యుత్ అంతరాయం లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు

**-లైన్ ఇన్స్‌పెక్టర్ రామచంద్రరావు**



**గోవిందరావుపేట, ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించాలనే లక్ష్యంతో విద్యుత్ అంతరాయం లేకుండా ఆదివారం చెట్ల కొమ్మలను తొలగించినట్లు లైన్ ఇన్స్ పెక్టర్ రామచంద్రంరావు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో రామచంద్రరావు మాట్లాడుతూ .. పసరా సబ్ స్టేషన్ పరిధిలో గల 11కేవీ, ముద్దలగూడెం రోడ్డు, నార్లాపురం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ లైన్‌లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించామని అన్నారు. వేసవికాలం గాలులు వీస్తుండడంతో అనుకోకుండా అధికంగా విద్యుత్ అంతరాయం ఏర్పడడమే కాకుండా నష్టం కూడా జరుగుతుందని, ముందస్తుగానే చెట్ల కొమ్మలను తొలగించినట్లు అయితే ప్రమాదాలకు, నష్టాలకు ఆస్కారం ఉండదని, నిరంతరాయంగా విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఆదివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కొమ్మలు తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ అంతరాయం కలిగినప్పటికి సహకరించిన విద్యుత్ వినియోగదారులకు రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్‌లు కమలా రావు, సుధీర్‌కుమార్, జేఎల్ఎం భిక్షపతి, సోమిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి**

**ఎంఈవో సురేందర్**



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని ఎంఈవో సురేందర్ అన్నారు. పదవతరగతి పరీక్షల సందర్భంగా ప్రభాత వార్తతో ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్యే పదవరతగతి పరీక్షలకు ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో రెండు సెంటరు ఎ మరియు బి సెంటర్లు, స్పోర్ట్ ్స పాఠశాలలో ఒక సెంటర్ ఏర్పాటు శామని ఆయన తెలిపారు. 428 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్న ఎంఈవో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు,విద్యుత్ సౌకర్యం, శానిటైజేషన్, వైద్య సిబ్బంది,పోలీస్ బందోబస్త్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈవో తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరిండెంట్ మరియు డిపాం ట్మెంటల్ ఆఫీసర్‌లు పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. 1: 20 నిష్పత్తిలో ఇన్విజిలేటర్స్ ఉంటటారని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జీరాక్స్ సెంటర్‌లు ఉదయం. 9.30 నిమిషాల నుండి 12. 30 వరకు మూసివేయాలని ఆదేశించారు. పది పరీక్షలు జరిగే వరకు మన ఊరు -మన బడి కార్యక్రమం నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. పరీక్షా నిర్వహించబడే సమయం ఉదయం 9 .30 నిమిషాల నుంచి 12. గంటల వరకు ఎట్టి పరిస్థితిలో ఎవరిని లోనికి అనుమతించబోమని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలను ఎలాంటి భయాందోళనకు గురి చేయకుండా వారికి పరీ క్షలకు సిద్ధం చేసి పరీక్షా కంద్రాలకు పంపించాలని ఆయన సూచిం చారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో సురేందర్ ఆకాక్షించారు.

# ముందుకు సాగని పాలంపేట-లక్ష్మీదేవిపేట రోడ్డు పనులు

**రోడ్డుకు సైడ్ కటింగ్ చేసి వదిలివేసిన వైనం**

**ఇబ్బందులో రెండు గ్రామాల రైతులు, ప్రజలు**

**వెంకటాపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట-లక్ష్మీదేవిపేట గ్రామల మధ్య ఉన్న రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. రెండు గ్రామాల ప్రజలకు రోడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ. 1 కోటి 30 లక్షలు మంజూరు చేసింది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ గత నాలుగు నెలల క్రితం రోడ్డు పనులు ప్రారంభించి జేసీబీతో రోడ్డుకు సైడ్ కట్టింగ్ చేశారు. ఎంతో హడావుడిగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ అసంపూర్తిగా పనులు వదిలి వేశాడు. దీనితో రైతులు, లక్ష్మీదేవిపేట, పాలంపేట గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాలంపేట గ్రామం నుండి లక్ష్మీదేవిపేట గ్రామ శివారులోని వసమాటు వరకు రోడ్డుకు ఒక ప్రక్క రెండు ఫీట్ల లోతుగా రోడ్డ కటింగ్ చేసి వదిలివేశారు. ఈ మార్గం గుండా నిత్యం ప్రజలు, రామప్ప ఆయకట్టు రైతులు వెళ్తుంటారు. పనులు వేగవంతంగా చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**పనులు చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు...**

**లక్ష్మీదేవిపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేశ్**

పాలంపేట-లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని లక్ష్మీదేవిపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేశ్ తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తి చేయకుండా వదిలివేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన కోరారు.

# దర్జాగా కాల్వ కబ్జా

### చోద్యం చూస్తున్న అధికారులు

**నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

నర్సంపేటలో భూ అక్రమణలు, కాల్వ కబ్జాలు అసైన్డ్ భూముల అక్రమణ కొనసాగుతూనే ఉంది. నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ల ఆక్రమణల పర్వం కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా మండలంలోని మహేశ్వరం గ్రామ శివారు నుండి పోతున్న ఎస్సారెస్పి డీబీఎం 40 కాల్వను పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు డాక్టర్ దర్జాగా ఆక్రమించి కాల్వపై అనుమతి లేకుండా స్లాబ్ వేసి కాల్వకు ఇరువైపులా సిమెంట్‌తో చదును చేసుకొని ఇనుప కుర్చీలు వేసి వాడుకుంటున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కాల్వ ద్వారా పంట పొలాలతో పాటు చిన్న చెరువులు కుంటల్లోకి నీరు పోవాల్సి ఉండగా ఆ డాక్టర్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాల్వను తనకు ఇష్టం ఇచ్చిన రీతిలో మలుచుకొని వాడుకోవడం చూస్తుంటే పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాల్వ అడుగు భాగంలో పైపు వేసి పైన స్లాబ్ వేసి కాల్వకు ఇరువైపులా అందమైన ప్రదేశంగా తయారు చేసి కాలక్షేపానికి ఉపయోగించుకుంటున్నాడు. ఇట్టి విషయమై సాగునీటి పారుదల శాఖ అధికారులు సందర్శించి కాల్వ ఆక్రమణ జరిగిందని తక్షణమే తొలగించాలని చెప్పినప్పటికి డాక్టర్ ఇప్పటి వరకు ఆ పని చేయలేదు. అధికారులు సైతం సందర్శించే తప్పా చర్యలు తీసుకోక పోవడంతో సదరు డాక్టర్ అధికారులు వచ్చారు పోయారు తనకు ఏం కాదులే అనే ధైర్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలోని లక్నెపెల్లి శివారు నుంచి బాలాజీ విద్యా సంస్థల మధ్య నుంచి మహేశ్వరం శివారు నుంచి పోయే ఈ కాల్వ నుంచి ఎస్సారెస్పీ జలాలు కనుక వస్తే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుంది కాని ఇలా కాల్వను అక్కడక్కడ పలువురు ఆక్రమించడం వల్ల నీరు రాకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని కాల్వపై ఉన్న కట్టడాన్ని తొలగించి రైతులకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# మండలంలో పర్యటించిన పొంగులేటి



**వెంకటాపురం(నూగూరు),ఏప్రిల్02,ప్రభాతవార్త:**

ఏజెన్సీ మండలాలు అయిన వాజేడు,వెంకటాపురం మండలాల పరిధిలో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారంనాడు పర్యటించారు.ఇందులో భాగంగా ఇటివల రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలిన శ్రీనివాసరావు దశదిన కర్మలకు హాజరైన అయన కుటుంబసభ్యులను అయన పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చు అన్నారు.దీనితోపాటు రెండు మండలాలలో ఉన్నా బిఆర్ఎస్,కాంగ్రెస్ ముఖ్యనాయకులని దానితోపాటు అయనకు ఉన్నా పాత పరిచయస్తులందరిని ఈపర్యటనలో భాగంగా కలిసి సమానలోచనలు చేశారు భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయంపట్ల తన వెంట ఉండే విధంగా చర్చలు జరిపినట్లు సమాచారం ఇటు బిఆర్ఎస్ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులని సైతం కలవడం మండలంలో చర్చకు దారితీసింది మొత్తానికి పొంగులేటి పర్యటన ఈరెండు మండలాలలో పొలిటికల్ వేడిని రాజేసింది అనే చెప్పవచ్చు పర్యటనలో అయన వెంట తెల్లం వెంట్రావు,కోరం కనకయ్య,తూళ్ళూరి బ్రమ్మయ్య,రామచారి,ప్రసాద్‌రాజు,చింతల శ్రీనివాస్,నవసింధుయాసం వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లాలో 3651 మంది విద్యార్థుల హాజరు

### 20 పరీక్షల కేంద్రాలు, సీసీ కెమెరాల ఏర్పాటు

**భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త**



పదవ తరగతి వార్షిక పరీక్షలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 3651 మంది విద్యార్థులు హాజరు అవుతుండగా అందులో 1830 మంది బాలురు, 1821 మంది బాలికలు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు సజావుగా రాయటం కోసం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 20 సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు, ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు హాజరు అయ్యేందుకు ఉచితంగా బస్ సదూపాయం కల్పించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదూపాయం, డెస్క్ బేంచీలు ఏర్పాటు చేయటంతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు. విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేయటం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# ములుగు డీఈఓ ఆధ్వర్యంలో

### పదవ తరగతి విద్యార్థులకు ఆర్శం ఆల్ ది బెస్ట్

### విద్యార్థులకు 30 అంశాలతో సలహాలు, సూచనలు

### ఆందోళన, భయం వీడనాడాలని, చేతిరాత మంచిగా ఉండాలని, వచ్చిన జవాబులు ముందుగా రాయాలి

### జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏ.ఎస్.ఓ అర్శం రాజు



**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**

జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఏఎస్ఓ అర్శం రాజు ఆల్ ది బెస్ట్ తెలుపుతూ 34 అంశాలతో కూడిన సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరీక్షల సమయంలో ఏఏ అంశాలు పాటించాలో పేర్కొన్నారు. ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాకా చదవాలని, తెల్లవారు జామున 4.30 గంటలకు నిద్రలేచి 6.30 గంటల వరకు చదువుకోవాలని తెలిపారు. మనసులో ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉండాలని, ఎట్టి పరిస్థితితో రాత్రిపూట నిద్ర భంగం కాకుండా చూసుకోవాలని, ఒక అరగంట విశ్రాంతి తీసుకోవాలని, అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించాలని, తరువాత పుస్తకంలోని ముఖ్యాంశాలు చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పౌష్టికాహారం లైట్‌గా తీసుకోవాలని, ఉదయం 8.30 కల్లా దూరం వారు 8.45 కల్లా దగ్గర వారు పరీక్ష కేంద్రానికి బయలుదేరాలని ఉదయం 8.30 నుండి 9.30 వరకు గంటసేపు ఎవరితో మాట్లాకుండా పుస్తకాంలోని ముఖ్యమైన వాటిని చదువుకోవాలని సూచించారు. ఉదయం 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, తోటి విద్యార్థులతో మాట్లాడకుండా, ప్రశాంతంగా పరీక్ష హాలులోకి చిరునవ్వుతో వెళ్లాలని, ఉపాధ్యాయులు చెప్పే సూచనలను గమనించాలని, జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టాలని, ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదువుకోవాలని, బాగా వచ్చిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు వ్రాయాలని, తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాయాలని, రాసేటప్పుడు ప్రశ్న నెంబరు, సెక్షన్ రాయాలని, జవాబు రాయడం పూర్తి కాగానే గీత కొట్టాలని, మరొక ప్రశ్నకు ఉపక్రమించాలని, చివరకు తెలియని ప్రశ్నలకు చివరగా జవాబులు రాయాలని, ఛాయిస్ ట్రై చేయాలని తెలిపారు. జవాబులు వెంటనే గుర్తుకు రాకపోతే చిరునవ్వులో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలాలని, స్ట్రెస్ మొత్తం వెళ్లిపోతుందని, మరిచిపోయిన విషయాలు గుర్తొస్తాయని అర్శం రాజు సూచించారు. బొమ్మలు, మ్యాప్, గ్రాఫ్ పేపర్ మీద పెన్ ఉపయోగించవద్దని ఆయన తెలిపారు.చివరి 15 నిమిసాలు వ్రాసిన పేపర్‌ని ఒకసారి పరిశీలించాలని, తప్పులు, ప్రశ్న నెంబర్లు సరిచూసుకోవాలని, బిట్ పేపర్ ఇవ్వగానే దారంతో కట్టాలని, వార్నింగ్ బెల్ కొట్టినా లేవవద్దని, అన్ని పరిశీలించాక జవాబు పత్రం ఇచ్చి తృప్తిగా బయటకు రావాలని పేర్కొన్నారు.

# రైతు కూలీగా గడపడం గొప్పవరం..

### సబ్ రిజిష్టర్ తస్లీమా ... ఆదివారం మిరుపతోటలో

### కూలీలతో కలిసి మిర్చి కోసిన తస్లీమా



**ములుగు రూరల్, ప్రభాతవార్త :**

వారమంతా విధి నిర్వహాణలో పని ఒత్తిడితో క్షణం తీరిక లేకుండా గడిపే సబ్ రిజిస్ట్రర్ తస్లీమా ఆదివారం సెలవు దినం కావడంతో కైకిల పోయి మిరుప తోటలో కూలీలతో కలిసి మిర్చి కోశారు. ములుగు మండలం జగన్నపేట గ్రామపంచాయతీ పరిధి ఇన్నగుంటూరుపల్లి గ్రామానికి చెందిన దేవీరెడ్డి జయలక్ష్మి - వెంకటస్వామిరెడ్డి దంపతుల మిరప తోటలో కూలీలతో కలిసి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు మిర్చి కోశారు. మహిళలతో కలిసి అన్నం తిన్నారు. పని చేసినందుకు గాను రూ.200 కూలీ తీసుకున్నారు. ఆ డబ్బులను ఓ పేద మహిళ కూలీకి తస్లీమా అందించారు. వ్యవసాయ పనులు చేయడం తనకు ఇష్టమని, రైతులా గడపడం గొప్పవరమని తస్లీమా అన్నారు. యువకులు ఖాళీ సమయాలలో కాలాన్ని వృధా (కాలక్షేపం) చేయకుండా వ్యవసాయ పనులలో తల్లిదండ్రులకు సహకరించాలని తస్లీమా విజ్ఞప్తి చేశారు.

# కుప్పకూలిన కాలవ

# ప్రజలసొమ్ము నీటిపాలు

### చేతిలో అధికారం ఉంటే పనులు చేయక్కర్లేదు

### ఉదయం నిర్మించారు.. సాయంత్రం కూలిన కాలువ

### అధికారుల పర్యవేక్షణ లేకనా.. కాంట్రాక్టర్ ఇచ్చే చేతివాటా

**డోర్నకల్, ఏప్రిల్02, ప్రభాతవార్త**

ఇటీవల గత కొద్దిరోజుల నుండి మున్సిపాలిటీ పరిదిలోని అన్నివార్డులల్ల సైడ్ కాలువలు, మున్సిపాలిటీ నిధుల నుండి సీసీరోడ్ల నిర్మాణాలు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా ఆదివారం పట్టణంలోని మెయిన్‌రోడ్ ప్రాంతంలో ఉదయం సైడ్‌కాలువను నిర్మించగా సాయంత్ర సమయంలో పశువులు నిర్మాణం చేసే కాలువను దాటుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ప్రమాదం తప్పిందని ప్రజలు తెలిపారు. సైడ్‌కాలువలు నిర్మాణం చేసే సంబందిత కాంట్రాక్టర్ అధికారుల అండ ఉండడం వల్లనే పనులను నాణ్యతలేకుండా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే కాలువపై ప్రజలు వెళ్లి ఉంటే పూర్తిస్థాయిలో ప్రమాదం జరిగి ఉండేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్‌లు ఇచ్చే చేతివాటాలకు కక్కుర్తిపడకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో పనులు చేపట్టాలని కోరుతున్నారు.



# గ్రామాల అభివృద్దే సిఎం కేసీఆర్ లక్ష్యం

**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

గ్రామల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకెళ్తున్నారని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మండలజెడ్పిటిసి బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో రూ.70లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో డివిజన్‌కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్‌రెడ్డి, ఎంపిటిసి పల్లె దేవమ్మ, ఉపసర్పంచ్ గజ్జి రామూర్తి, మండలపార్టీ ఉపాధ్యక్షులు మొగిలి మల్లేష్,



పట్టణ సోషల్‌మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు, గ్రామపార్టీ ప్రధానకార్యదర్శి ఆవుల ఉపేందర్, గోనె శ్రీను, రచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విధ్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

నవతెలంగాణ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీమ్



వరంగల్ ప్రభాతవార్త :
నేటినుండి జరగనున్న ఎస్ఎస్‌సి పరీక్షలు రాయనున్న దివ్యాంగ విధ్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నవతెలంగాణ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీమ్ ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాల్లో రాయడానికి అనువుగా విధ్యార్థులకు సౌకర్యాలు ఉండేలా చూడాలని జిల్లా విధ్యాశాఖ అధికారులను కోరారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీరు, కూర్చుని రాయడానికి అనుగునంగా సీటింగ్ వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మానవ జీవితంలో గీత జ్ఞానం తెలుసుకోవడం తప్పనిసరి



కమలాపూర్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 02
మానవ జీవితంలో గీత జ్ఞానం తెలుసుకోడానికి తప్పనిసరని త్రైత సిధ్ధాంత ప్రభోధ సేవాసమితి హిందూజ్ఞాన వేదిక హుజరాబాద్ కమిటి అధ్యక్షుడు రవిందర్ రెడ్డి సూచించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహిత త్రైత సిధ్దాంత అదికర్త ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల దివ్య ఆశిస్సులతో చైత్రమాస ఆదివారం కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో ఇందూ జ్ఞాన ధర్మ ప్రచారం చేశామన్నారు. త్రైత సిధ్దాంత అదికర్త ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులచే రచించబడిన భగవద్గీత వంద ఆధ్యాత్మిక గ్రంధాలను వితరణ చేసి ప్రతీ ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక ప్రియులకు అతి సమీపంలో ఉండడానికి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిధ్దాంతం ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటి సభ్యులు రాంబాబు, శ్రీధేవి, వంశీ, తిరుపతి కుమార్, సతీష్, గోపి, రామస్వామి, అద్వితీయ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆనంద్ మోహన్ ఘన విజయం

శుభాకాంక్షలు తెలిపిన ఆకుతోట సుధాకర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్‌లోని ఎల్లం బజార్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆకుతోట సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఇటీవల ఆదాలత్‌లో జరిగిన వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైనా ఎల్కుర్తి ఆనంద్ మోహన్ ఘన విజయం సాధించిన సందర్బంగా వీరితో పాటు ఫోర్స్ సెక్రటరీగా గంప వెంకటరమణలకు స్థానిక కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్ వీరికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఆత్మీయంగా సన్మానం చేసి డివిజన్లో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, సీనియర్ న్యాయవాది శ్రీనివాస్, నాగరాజు, ఆర్టీసి సీనన్న, ఎండి మస్తాన్, శ్యామ్, మబ్బు ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పందికొండ శిరాజ్, బండారి సదానందం, కొల్లూరి మల్లేష్, చాగంటి శ్రీనివాస్, కొలిపాక రమేష్, వెంకన్న, ప్రముఖులు మట్టెవాడ టీం సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ పూజలో ఎమ్మెల్యే ఆరూరి



హసన్ పర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 02:
గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధిలోని పలివెల్పుల గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రమణ్యస్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవంలో నిర్వహించిన పూజల్లో బాగంగా బి.అర్.ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీఠ వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆలయల అభివృద్ధికి సహకరించిన ధాత పలి వేల్పులకి చెందిన గ్యాదర బోయిన పద్మ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు నేరెడ్ల శ్రీదర్, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కంది కొండ చేరాలు, పోతారబోయిన లోకేష్, పెద్ద బోయిన నాగరాజు, పోతారబోయిన అంకూస్ బాబు, సల్ల భూపాల్, విజేందర్, దయాకర్, రాజక్క, రమేష్, శ్రవణ్, రాజా కొమురయ్య, సదానందం భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శనిగరంలో పౌర హక్కుల సమాచార చట్టం అవగాహణ



కమలాపూర్, ప్రభాత వార్త, ఏప్రిల్ 02:
కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో అంబేడ్కర్ కమిటీ హాల్‌లో పౌర హక్కుల సమాచార చట్టం స్థానిక తహసీల్దార్ రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గ్రామ ప్రజలకు పలు సలహాలు సూలు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా పోలీసులు ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘ ప్రెసిడెంట్ చెరిపెల్లి క్రస్టతఫర్, ఉపాధ్యక్షులు వక్కల కుమార్ దాస్, చెరిపెల్లి మల్లేశం, బోచ్చు ఆమోస్, మేకల పురుషోత్తం. కుల పెద్దలు. పాల్గొన్నారు.

## కెజిబిఎ విధ్యార్థులకు కరాటె బెల్టులు అందజేసిన ఐస్సై హరిత

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 02:
మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విధ్యాలయంలో ఎస్ఒ.స్రవంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి.హరిత ముఖ్య అతిధిగా పాల్గొని కరాటె బెల్టులు అందజేశారు. ఈ సంధర్బంగా ఎస్సై మాట్లాడుతూ కరాటె శిక్షణలో తగు ప్రాముఖ్యత పొంది పోటీలలో గెలుపోందిన విజేతలకు ఎల్లో బెల్ట్, రెడ్ బెల్ట్ లతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. బాలికలు బాల్యదశ నుండే అన్ని రంగాల్లో పాల్గొని మెలుకవలు తెలుసుకోవాలని కరాటె లాంటి విధ్యల్లో నైపుణ్యం సంపాదించుకుంటే జివితంలో ఎదురయ్యే సమస్యల్లో ఆత్మ రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి తిరుమల, స్వరూప, స్వప్న, యశోద, కిరణ్మయి, విధ్యార్థులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



మామునూర్, ఎప్రిల్ 02: ప్రభాతవార్త
గ్రేటర్ 43వ డివిజన్ అల్లిపూర్ గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతుగంటి రాజశేఖర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసులోవాలని లోరారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు బుస్స వెంకన్న, ముప్ప నర్సయ్య, అర్పి లక్క రాణి, యూత్ నాయకులు కంచర్ల అనిల్, సాంబశివ, డాక్టర్లు విజయ్ కుమార్, నిఖిత, సుష్మ, ఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పోషకాహార పోగ్రాం




మామునూర్, ఎప్రిల్ 02 ప్రభాతవార్త:
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ లోని మామునూర్, లక్ష్మింపురం అంగన్వాడి సెంటర్ నందు పోషక ఆహార పక్షం వెల్ బేబీ షో ప్రోగ్రాంకు స్థానిన కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ హజరై కుర్యక్రమం ప్రారంభించారు. ఈ సంధర్బంగా కార్పోరేటర్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్న పిల్లలు అంగన్వాడి సెంటర్ లో అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీని ద్వారా పిల్లలను రోగనిరోదకాన్ని పెంచి అంటువ్యాదుల నుండి పిల్లలను రక్షించవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్లు కొట్టెమనోహర, రేణుక, జన్ను శోభ, సింగారపు సుజన, రాహేలా, డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపిసి క్రీస్తుపురం సంఘ కాపరి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పరిధిలో మట్టల ఆదివారం సందర్భంగా వాడ వాడ దేవుని సువర్త ప్రకటించబడ్డది ఐపిసి క్రీస్తుపురం సంఘ కాపరి ఎమ్స్ సామెల్ అయ్యగారి ఆధ్వర్యంలో దేవుని వాఖ్యము స్తుతిస్తూ సంఘ పెద్దలు వాడవాడనా పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జన్ను ప్రకాశం, సెక్రటరి జన్ను భాస్కర్, జాయింట్ సెక్రటరీ జన్ను యోసబ్‌రాజ్, ట్రెజరర్ జన్ను చిన్న సుధాకర్, జాయింట్ ట్రెజరర్ జన్ను ప్రమోద్, జన్ను అరుణ, సండే స్కూల్ టీచర్ జన్ను మేరి, మేఘన కీర్తన, షాలోమ్, ఎక్సిబా, బ్యూలా, రమ్య, నికిత, యూత్ జన్ను ప్రసాద్, మంద సన్నీ, జన్ను ప్రశాంత్, జొన్న కిరణ్, జనుల సతీష్, జను, నిఖిల్, పిల్లలకు ఆశీర్వదకరంగా దేవునికి మహికరంగా పాల్గొనడం జరిగింది.

# పాపన్న ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, ఆదిత్య హాస్పటల్ ఎండి డాక్టర్ కల్నల్ భిక్షపతి, వంగ రాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో జరిగిన సర్వాయి పాపన్న 313 వర్థంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ అధ్యక్షత వహించగా వార ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గ్రామంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖిలాషాపురం గ్రామంలో కోటను ఏర్పాటు చేసుకుని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని వారు కొనియడారు. నిజాం నవాబులకు పాపన్న తన సైన్యంతో గొల్కొండ కోటపై దండెత్తి నిజాం నవాబులను గడగడలాడించి న కోటను తన వశం చేసుకున్న బహుజన వీరుడు పాపన్న అని వారు కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు శాగకైలాసం, గ్రామ మాజీ సర్పంచ్ దూడల యాదగిరి, బాల్నె రాజయ్య, బీమగోని చంద్రయ్య, జిట్టె వీరస్వామి, కావటియాదగిరి, కట్ల సదానందం, మోహన్, కొంరయ్య, వెంకటేశ్వర్లు, మేల్లశం,వెంకటయ్య, శంకర్, నరేష్, ఉప్పలయ్య, రమేష్, కుమారస్వామి, సునీత, కవిత, వెంకటమల్లయ్య, లక్ష్మీనారాయణ, మహేందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్థంతి వేడుకలు



**పాలకుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వర్థంతి సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో పాపన్న విగ్రహ నిర్మాణ ప్రతిష్ఠ ఆవరణలో గౌడ జనహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి యువత పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్ తరాలకు స్ఫూర్తి కావాలని వారన్నారు. ప్రభుత్వం జయంతి వర్థంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో పలుసంఘాల నాయకులు మూల వెంకటేశ్వర్లు సోమనారాయణ,బుర్ర కుమార్, బండి సోమయ్య,కమ్మగాని చుక్కపరమేశ్వర్, గిరగాని సమ్మయ్య, దామోదర్, రమేష్ రాజా, చిట్యాల సోమన్న, కాటబత్తిని రమేష్, సోమన్న, సత్యనారాయణ, యాకన్న, రమేష్, సోమేశ్వర్, సతీష్, పరమేశ్వర్, వెంకన్న,సోమలక్ష్మి, యాకయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ వారి మెగా హెల్త్‌క్యాంప్



**జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలో మెడికవర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో మెగా హెల్త్‌క్యాంపు నిర్వహిం చారు. మెగా వైద్యశిబిరంను లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్, వాసవి గెలాక్సీక్లబ్, వాసవి గెలాక్సి వనితక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా మెడికవర్ ఆస్పత్రికిచెందిన కార్డియా లజిస్ట్ డాక్టర్‌జి. దామోదర్‌రెడ్డి, రేడియో డయాగ్నసిస్ డాక్టర్ బి.నాగతేజ శిబిరానికి హాజరైన ప్రజలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆరి ్డనేటర్లు లయన్ గందె వేణు,తొడుపునూరి ప్రసాద్, వాసవి గెలాక్సీ అధ్యక్షులు ఐతా శ్రీకాంత్, సెక్రటరీ ప్రసాద్, ట్రెజరర్ పాండు, వాసవివనితా క్లబ్‌గెలాక్సీ జనగామ అధ్యక్షులు తొడుపునూరి కవిత, సెక్రటరీ కలకుంట్ల అన్నపూర్ణ, ట్రెజరర్ వంగపల్లి వనిత, సభ్యులు, వంగపల్లి శేఖర్, కాసర్ల సంతోష్, గట్టు శ్రీను, గందెప్రవీణ్, కె.రాజు,నటరాజు పాల్గొన్నారు.

# పాపన్న ఆశయాలను సాదిద్దాం



**కొడకండ్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్థంతిని పురస్కరించుకుని గౌడసంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్‌పేరం రాము గౌడ సంఘం కార్యదర్శి దూలం సతీష్ మాట్లాడుతూ సర్దార్‌సర్వాయి పాపన్న జీవితం ఎందరికో ఆదర్శం ఆయన మనవాడు కావడం మన అదృష్టం అని, నాడు సాధారణ కల్లుగీత కార్మికుడైన సర్దార్ సర్వాయిపాపన్న కేవలం 12మందితో ఒక గుంపును ఏర్పాటుచేసి నాటి నిజాం రజాకార్లపై తిరుగుబాటు చేసి 12వేల మంది సైన్యాన్ని తయారుచేసిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులంతా ఐక్యంగా ఉండాలని, వారందనిరిన ఏకతాటిపైకి తీసుకరావాలని అప్పుడే రాజ్యాధికారం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు మసూరం వెంకట నారాయణ, ఆసిఫ్, కోటేశ్వరరావు, గౌడసంఘం నాయకులు కారుపోతుల దయానంద్, నర్మెట శేఖర్, ఉపాధ్యక్షుడు మెరగు సోమేశ్వర్, పనస చంద్రమౌళి, శ్రీనివాస్, వెంకన్న, సోమన్న , సంపత్, ఉపనపలయ్య, ఉపేందర్, వీరగోని రాందాస్, సతీష్, ఐలయ్య, పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జనగామ కల్చరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని ఉషోదయ గార్డెన్‌లో 1996-97బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ పకీర్‌యాదగిరి, వైపీ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సయ్యలను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉన్నప్పుడే గురువులకు సంతోషమని ఇంత పైస్థాయికి ఎదిగి మంచి ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులను చూసి ఉపాధ్యాయులందరికి చాలా ఆనందంగాఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో అరుణ్, స్రవంతి, మధు, కృష్ణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని జిల్లాపరిషత్ ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన అప్పటి హెచ్ఎస్‌సీ విద్యార్థులు 57సంవత్సరాల అనంతరం అందరూ ఒకేచోట పట్టణంలోని కెమిస్ట్ భవనంలో కలుసుకున్న అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ గురువులు ఎన్.ప్రభాకర్‌రావు పాల్గొని ఆశీస్సులు అందచేయగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్యసారథిగా ఆరుట్ల నర్సింహారెడ్డి సారథ్యం వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా అప్పటి విద్యార్థులు మారం లక్ష్మయ్య, డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, లెక్చరర్ చంద్రశేఖర్, ఆర్.శ్రీనివాసులు, బుక్క రవీందర్ సహకారంతో పాటు 45మంది పూర్వ విద్యార్థులు పాల్గొని వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం కీర్తిశేషులైన విద్యార్థులకు మౌనం పాటించి సంతాపం తెలియచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మారోజు ప్రేమానందం, మోహన్‌రెడ్డి, రిటైర్డ్ డీఎస్‌పీ వీరారెడ్డి, రిటైర్డ్ ఎక్సైజ్ వీరబ్రహ్మం, బి.సత్యనారాయణ చారి తదితరుల పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ



**జనగామ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** హమ్ సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో బస్తీ సె లేకే గావ్ తక్ కిద్‌మత్ అనే నినాదంతో కార్యక్రమానికి జనగామ సామాజిక సేవకులు మహ్మద్ యాకూబ్‌పాషా శ్రీకారం చుట్టారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో బచ్చన్నపేట మండలం పలుమారుమూల గ్రామాలలో పేద మధ్య తరగతి మజీద్ ఇమామలకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు వారికి అందించారు. ఇదే తరహాలో మారుమూల గ్రామాల్లో ఉన్న మజీద్ ఇమామ్‌ను ముస్లిం పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. దాతలు సహకరిస్తే హంసాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ హమీద్, మహ్మద్ రోహిత్,మహ్మద్‌అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

# ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయండి

జఫర్‌గడ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని రైతుసంఘం మండల కార్యదర్శి యాకూబ్‌పాషా అన్నారు. మండలకేంద్రంలో సీపీఐ ప్రజాపోరుయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ములుగులో గిరిజన యూనివర్శిటీ కాజీపేటలోరైల్వేకోచ్ పరిశ్రమ, జనగామనుంచి ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతోఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోరుయాత్రను నేడు జనగామ జిల్లాకేంద్రంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. అలాగే ఈనెల 5న హన్మకొండలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రడపాక యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 313వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలం లోని తాటికొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి స్థానిక సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న సేవలను ఆమెగుర్తుచేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి,ఉపసర్పంచ్ మారపాక రాములు, ఐక్యసాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్ జిల్లా నాయకులు సనాది రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**- తానేదార్‌పల్లిలో..:**
మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు అధ్యక్షత ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి,ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, స్టేషన్‌ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని సర్వాయిపాపన్న



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్,వైస్‌చైర్మన్ చల్ల చందర్‌రెడ్డి, సర్పంచ్ గాదె చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**జఫర్‌గడ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో సోమవారం నిర్వహించబడే జఫర్‌గడ్ 1 క్లస్టర్ ఆత్మీయ సమావేశాన్ని బీఆర్ఎస పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిదులు పాల్గొని విజయవంతం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, ఎంఈపపీ రడపాక సుదర్శన్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూనూరు క్లస్టర్ పరిధిలో మొత్తం పది గ్రామాలు ఉన్నాయని, సుమారు 2500 మందితో కార్యక్రమం నిర్వహిస్తామని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరు కానున్నట్లు వారితోపాటు జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, పార్టీ శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పలు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.

# మాచర్ల సత్యనారాయణ సేవలు మరువలేనివి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
డివిజన్ పరిధిలోని శివునిపల్లి పట్టణంలోని సిరిపురం గార్డెన్‌లో లయన్స్ పీడీజీ జాన్‌బన్నీ అధ్యక్షతన ఘన్‌పూర్ వ్యవస్థాపక అధ్యక్షుడు జిల్లా కేబినెట్ కార్యదర్శి మాచర్ల సత్యనారాయణ సంతాప సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ ప్రముఖులు హాజరై సత్య నారాయణ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు మాట్లాడుతూ సత్య నారాయణ క్లబ్ తరుపున చేసిన సేవలు మరువలేనివన్నారు. లయన్స్ భవన్ స్థల సేకరణ, భవననిర్మాణానికి కృషి చేశారన్నారు. అదేవిధంగా స్థానిక తిరుమల నాద దేవాలయ పునరుద్ధరణకు సహకార మందించారన్నారు. ఆయన ఆశయ సాధనకు లయన్స్‌క్లబ్ సభ్యులు కృషిచేయాలన్నారు.



కార్యక్రమంలో పీడీజీలు రాజిరెడ్డి, శ్రీనివాసరావు, లక్ష్మీనర్సింహారావు, జిల్లానాయకులు త్రివేణిరెడ్డి, పి.హరికిషన్‌రెడ్డి,పి. వెంకటేశం,శ్యామల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంత వాసులకు కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి





**-పొంగులేటి డిమాండ్**

**వాజేడు ప్రభాతవార్త:**
గోదావరి పరివాహక ప్రాంత వాసులకు వరదల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వాజేడు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశమైన ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గోదావరి వరద సమయంలో పరివాహక ప్రాంతాల్లో పక్కా గృహాలు, కరకట్ట నిర్మాణానికి వెయ్యికోట్లు ఇస్తానని నేటి కార్యరూపం దాల్చలేదని తక్షణమే ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేయ్యాలని డిమాండ్ చేశారు. ఇటీవల అకారణ వర్షాలకు తక్షణ సహాయం కింద రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని వాజేడు మండల రైతులకు కూడా వర్తింపజేయాలని, నష్టపోయిన రైతులకు రూ.75వేలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అందరి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని, ఏ పార్టీలో చేరేది త్వరలోనే తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గం నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, వాజేడు ఎంపీపీ శ్యామల శారదా, జెడ్పిటిసి తల్లడి పుష్పలత, వాజేడు మండల నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, కళ్యాణ్, డిసిసిబి డైరెక్టర్ భవాని శంకర్, రమాచారి తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## 5న ఆత్మీయ సమ్మేళనం



**కొడకండ్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 5న ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయితండా, రామన్నగూడెం, బోడోనికుంట తండా, చెరువుముందు తండా,నీలిబండ తండా గ్రామపార్టీ ఇన్‌చార్జిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,గ్రామపార్టీ అధ్యక్షులు ఆయా గ్రామాల ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటుచేసి సమావేశంలో రామోజీ మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు హాజరవుతారని తలెఇపారు. సమావేశానికి రెండు ఎంపీటీసీల క్లస్టర్‌ప్రకారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు , సభ్యులు బూత్‌కమిటీల కన్వీనర్లు కోకన్వీనర్లు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభ స్థలానిన పరిశీలించారు. సమావేశంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి, మండ రైతుబంధు అధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్‌రావు, భారత్ శ్రీను, ఎంపీటీసీ రాంకోటి, గ్రామాల ఇన్‌చార్జిలు దీకొండ రమేష్, తండా రమేష్, బాకీ ప్రేమకుమార్, కృష్ణమూర్తి, ఎల్లప్ప, ఉపుపలయ్య, పులిసింగ్,తుకారం, లింగయ్య, సోమాని, పి.యాదగిరి, సతీష్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను జనగామ పట్టణం హైదరాబాద్ రోడ్‌లోని హరిహర ఫంక్షన్‌హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జనగామ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్ హాజరుకాగా, కెజీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య గౌడ్, గౌడసంఘ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లుగౌడ్, గోపా గౌడసంఘం అధ్యక్షులు ఆంజనేయగౌడ్, మార్క ఉపేందర్, బస్వగాని మహేందర్, ఋషిగంపల సమ్మయ్య, పి.కుమారస్వామి, వివిధ గౌడకులసంఘాల సభ్యులు హాజరై సర్దార్‌సర్వాయిపాపన్న గౌడ్ చేసిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్, ఆర్డీవో మధుమోహన్, వడ్లకొండ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీవసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రెస్ అకాడమీ లక్ష్యం

**ముగిసిన రెండు రోజుల శిక్షణ తరగతులు**



*భూపాలపల్లి, ఏప్రిల్02, ప్రభాతవార్త*

జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యంగా ప్రెస్ అకాడమీ పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జిల్లాలోని విలేకరులకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జర్నలిస్టులకు సర్టిఫికెట్లు, బ్యాగులను అందజేశారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ పాత్రికేయులు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పనిచేస్తున్నారని, ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 32 వేలకు పైగా అక్రిడేషన్ కార్డులను జారీ చేయటం జరిగిందని, ఇందులో 15 వేలకు పైగా జర్నలిస్టులు జీతాలు లేకుండా పనిచేస్తున్నారని, వారి కోసం ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీని ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం 42 కోట్ల నిధులను కేటాయించిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రెస్ అకాడమీ ద్వారా మరణించిన 500 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద ఒక్కో కుటుంబానికి రూ.2.5 లక్షలను అందజేయటం జరిగిందని, కరోన సమయంలో 4 వేల మంది జర్నలిస్టులకు దాదాపు ఏడు కోట్ల ఆర్థిక సహాయం అందజేయటం జరిగిందని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ వార్తలను రాసిన విలేకరులు కీలక పాత్ర పోషించారని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఓఎస్డీ రహెమాన్, మేనేజర్ వెంకటేశం, జర్నలిస్టు నాయకులు మారుతిసాగర్, విష్ణువర్ధన్‌రెడ్డి, బిఆర్ లెనిన్, వెంకన్న, తడక రాజ్‌నారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్క శరత్ బాబు

*టేకుమట్ల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*



సమాచార హక్కు చట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామకృష్ణపూర్ (టి) గ్రామానికి చెందిన మార్క శరత్ బాబును నియమించినట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర గౌడ్ ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతం చేయడంలో ఉద్యమకారుడుగా పని చేస్తూ, 2020లో టేకుమట్ల మండల గౌరవ అధ్యక్షుడిగా పని చేసినారు అని ఆయన అన్నారు. అనంతరం శరత్ బాబు మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఐను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

*భూపాలపల్లి, ఏప్రిల్02, ప్రభాతవార్త*



భూపాలపల్లి సీఐగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాంనర్సింహారెడ్డిని ఆదివారం భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి గణేష్, అభిలాష్‌రెడ్డి, సందీప్‌గౌడ్, మేకల ప్రశాంత్, బొద్దు సాయికుమార్, రాజుకుమార్, శ్రీరాజ్, యూత్ నాయకులు సింగనవేని చిరంజీవి, కప్పల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపయ్య వర్ధంతి వేడుకలు

*భూపాలపల్లి, ఏప్రిల్02, ప్రభాతవార్త*



సామాజిక ఉద్యమకారుడు, బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గారి వద్ద తురుష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళన చేసేవారని, వారు హింసాత్మకంగా గురి చేస్తూ పీడించి రకరకాల శిస్తులతో వసూలు చేసేవారని అన్నారు. వారిపై తిరుగుబాటు చేసి పేదవారికి సహాయం చేసిన ఘనత సర్దార్ పాపన్నకు దక్కుతుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్, కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు బత్తిని శివశంకర్‌గౌడ్, నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక రంగంలో సుబాష్‌కు మహానంది అవార్డు

*గణపురం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*



మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన ఆకుల సుభాష్ ముదిరాజ్‌కు సామాజిక రంగంలో మహానంది అవార్డు లభించింది. హైదరాబాద్ ఈ నెల 2 తేదీన త్యాగరాయ గాన సభ ప్రాంగణంలో సామాజిక సేవ రంగంలో తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారం వేడుకలలో బ్రహ్మశ్రీ దైవజ్ఞ తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్, వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత శ్రీకాంతి కృష్ణ చేతుల మీదుగా సుభాష్ మహానంది అవార్డు అందుకున్నారు. మహానంది అవార్డు అందుకున్న ఆకుల సుభాష్ ముదిరాజ్‌కు మండలంలోని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*రేగొండ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వంగాల చంద్రమౌళి మరణించగా వారి కుటుంబ సభ్యులను సాంబారి సాయికుమార్ పరామర్శించి 5000వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని సాయి యువసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కానుగంటి లక్ష్మణ్ తెలిపారు. వారి వెంట యూత్ మండల ప్రధాన కార్యదర్శి బైకని సదానందం, నిజాంపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, ఉపాధ్యక్షులు బొమ్మ ఎల్లస్వామి వేల్పుల రఘుపతి, దండబోయిన రాజు, బొమ్మకంటి చిరంజీవి, అక్కల రమేష్, రాహులు, కానుగంటి శ్రీనివాస్, నాంద్రేరవీందర్, నాంద్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జనక్‌ప్రసాద్‌ను అభినందించిన ఐఎన్‌టియుసి నాయకులు

*భూపాలపల్లి, ఏప్రిల్02, ప్రభాతవార్త*

జేబీసీసీఐ శాశ్వత మెంబర్‌గా ఎన్నికైన ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బి జనక్‌ప్రసాద్‌ను భూపాలపల్లికి చెందిన ఐఎన్‌టియుసి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ గత వేజ్‌బోర్డు చర్చల్లో ఐఎన్‌టియుసి పాల్గొనకపోవటం వలన కార్మికులు కొంత మేరకు నష్టపోవటం జరిగిందని, వచ్చే చర్చల్లో కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్చల్లో పాల్గొనటం జరుగుతుందని వెల్లడించారు. కార్మికులకు రావల్సిన బెనిఫిట్స్ విషయంలో వచ్చే చర్చల్లో ప్రధానంగా ఐఎన్‌టియుసి మాట్లాడటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, నాయకులు సంది జనార్దన్, బండి శ్రీనివాస్, రాంచందర్, రాజయ్య, లక్ష్మినారాయణ, దేవిలాల్, పూర్ణచందర్, నాగరాజు, సాగర్, భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నిధుల దుర్వినియోగం ఫిర్యాదుపై సస్పెన్షన్ వేటు

*మల్హర్‌రావు, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య సస్పెన్షన్ అయినట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. గ్రామ పంచాయితీలో నిధుల దుర్వినియోగం, జిపి సిబ్బందితో సర్పంచ్ వెట్టి చాకిరి చేయించుకున్నట్లుగా ఆటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పంచాయితీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 37(5) ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్, ఉపసర్పంచ్‌లపై సస్పెషన్ చేసినట్లు తెలుస్తోంది. ఎంబి రికార్డులు లేకుండా స్ట్రీట్‌లైట్స్ 30 రోజుల ప్రణాళికలో పనులు, నీటి సరఫరా పరికరముల కొనుగోలు, సబ్ మొర్సిబుల్ మోటార్ల రిపేర్, సేడ్ కాలువ, కల్వర్టు సీసీరోడ్ల నిర్మాణ బిల్లులు జీఎస్టీ డబ్బులు డ్రా చేయుట తదితర సొమ్ము దుర్వినియోగం చేసినట్లుగా రూ.1409057 అభ్యంతరం ఖర్చు, రూ.676586 రికవరికి ఉన్నతాధికారులు ఆదేశించినట్లుగా తెలిసింది.

## ఆటో బైక్ ఢీ.. ఒకరు మృతి

కురవి, ఏప్రిల్02, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతిచెందగా మరోకరికి తీవ్రగాయాలతో ఆసుపత్రికి చేరిన సంఘటన మండలంలోని మన్నెగూడెం శివారులో ఆదివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి సీరోలు హెడ్‌కానిస్టేబుల్ కథనం ప్రకారం.. కురవి నుండి ఖమ్మం వెళ్తున్న ఆటో నెంబర్ టిఎస్4665, ఖమ్మం నుండి ఇద్దరు బైక్‌పై వస్తున్న నేపథ్యంలో మన్నెగూడెం శివారులో మూలమలుపు వద్ద ఆటోబైక్ ఢీకొని



బైక్‌పై ఉన్న మల్లు సురేష్‌రెడ్డి(37)అక్కడికక్కడే మృతిచెందగా బైక్ నడుపుతున్న కె.నవీన్‌రెడ్డికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరు ఖమ్మం వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద నివాసం ఉంటున్నారు. కాగా మృతిచెందిన సురేష్‌రెడ్డి లారీడ్రైవర్. ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పెర్కొన్నారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సంసంగ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కురవి, ఏప్రిల్02, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన కురవి శివారులో చోటుచేసుకుంది. ఎస్సై మధుబాబు కథనం ప్రకారం మండలంలోని సాదుతండాకు చెందిన భూక్య వీరన్న(30) సెంట్రింగ్ పని చేస్తుండేవాడు. అదేక్రమంలో ఆదివారం పని ముగించుకొని తిరిగి తన ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో కురవి అయ్యగారిపల్లి ప్రధాన రహదారిపై వెనుక నుండి ట్రాక్టర్ వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై మధుబాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హాథ్ సే హాథ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి వరం

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

హాథ్ సే హాథ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి వరం అని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు చేరువవుతున్నారని రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు.

## ఎస్సీవర్గానికి ఆలయకమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి



కురవి, ఏప్రిల్02, ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని బహుజన సమాజ్‌వాద్‌పార్టీ జిల్లా ఇంచార్జ యల్.విజయ్‌కాంత్, ఉపాధ్యక్షులు తగరం నాగన్నలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. తోటి గిరిజన ప్రజాప్రతినిధులు ఎస్సీ సామాజిక వర్గం పట్ల కులవివక్షత పాటిస్తూ వారిని కేవలం ఓటువేసే యంత్రాలుగా చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికవిభాగం అధ్యక్షులు ఐనాల పరుశురాములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐతం ఉపేందర్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు మిర్యాల శ్రీను, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి సయ్యద్‌ఖాజా, సామ్యూల్, టిడిపిపార్టీ మండల అద్యక్షుడు పేరం వీరస్వామి, బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షుడు మేడి రాములు, ప్రధానకార్యదర్శి కామిండ్ల మహేష్ తిదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి



కురవి, ఏప్రిల్02, ప్రభాతవార్త

సర్దార్ సర్వాయి పాపన్నను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్రగౌడసంఘం నాయకులు రంగన్నగౌడ్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న 313వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతిశివాజి సమకాలికులు, బడుగు,బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతోపాటు తెలంగాణ ప్రాంతంలోని సుమారు 32కోటలను జయంచి బడుగుబలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి సైదులుగౌడ్, సతీష్‌గౌడ్, మడ్డి వీరన్నగౌడ్, జెర్రిపోతుల వీరన్నగౌడ్, దొంతగాని వీరన్నగౌడ్, రామన్నగౌడ్, మల్లేశంగౌడ్, లక్ష్మయ్యగౌడ్, వెంకన్నగౌడ్, రామకృష్ణగౌడ్, సోమన్నగౌడ్, రవీందర్‌గౌడ్, యాదగిరిగౌడ్, రాందాస్‌గౌడ్, వెంకన్నగౌడ్, వీరభద్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మహాసభలను జయప్రదం చయండి



మహబూబాబాద్, ఏప్రిల్02, ప్రభాతవార్త

ఈ నెల 16,17వ తేదీలలో తిరుపతిలో జరుగనున్న ఐఎఫ్‌టియు అఖిలభాతర 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులను కోరారు. ఆదివారం బట్టుఅంజయ్య స్మారకభవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మహాసభలలో దేశావ్యాప్తంగా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ముఖ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్‌కోడ్‌లపై, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేసే కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా చర్చించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొదించుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్దఎత్తున కార్మికులు పోరాడాలని జనార్ధన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి హలావత్ లింగ్య, ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య, పిన్నోజు చంద్రమౌళి, బానోతు లచ్చిరాం, తెలబోయిన కృష్ణ, మాచర్ల వెంకన్న, సజ్జనపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమకు అంగవైకల్యం అడ్డుకాదు

- దివ్యాంగులు ఒక్కటైన వేళ
- దాతల సహకారంతో వివాహం



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్02, ప్రభాతవార్త

ప్రేమకు అంగవైకల్యం అడ్డుకాదన్న విషయాన్ని ఒ దివ్యాంగుల జంట నిరూపించింది. మండలంలోని వాళ్లిదరూ పుట్టకతోనే దివ్యాంగులు. ఇతరుల సహాయం లేనిదే కాలు కూడా కదపలేని పరిస్థితి. ఇలాంటి సమయంలో ఒ దివ్యాంగ సమావేశంలో ఇద్దరి మనసులు ఒకటై ప్రేమెగా మారి పెద్దలను ఒప్పించి దాతల సహకారంతో ఒక్కటైన సంఘటన గత రెండురోజుల క్రితం మండలంలోని వేంనూరు గ్రామశివారు ఉత్తరతండా గ్రామపంచాయతీపరిధిలోని రాయికుంటతండాకు చెందిన భూక్య లచ్చు,జ్యోతి దంపతుల కుమార్తె రాజేశ్వరి కేసముద్రం మండలం రంగాపురం తండాకు చెందిన ధరావత్ వీరు,సట్ట కుమారుడు వెంకట్రాములు దాతల సహకారంతో ప్రేమవివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు వదూవరులు, ఇరువురు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. వివాహానికి ఆర్ధికసాయం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరతండ సర్పంచ్ ఆంగోతు కాంతి, ఎంపిటిసి మంగిలాల్‌నాయక్, రామునాయక్, చాంప్లనాయక్, మాజీ ఎంపిటిసి నలమాస వెంకన్న, నలమాస సాయి ఉన్నారు.

## పది విద్యార్థులకు ఉచిత ప్రయాణం

మహబూబాబాద్, ఏప్రిల్02, ప్రభాతవార్త

నేటి నుండి పదొవతరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని విద్యాశాఖ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొంది. విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లను చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకు, ఆందోళనకు గురికాకుండా పరీక్షలను పూర్తిచేయాలన్నారు.

# రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం

- యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు.... - వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగురవేస్తాం...







ఎర్రుపాలెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. ఆదివారం జమలాపుంర గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎర్రుపాలెం మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీపై కూడా గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొమ్మల రామ్మూర్తి, జిల్లా నాయకులు చావా రామకృష్ణ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ శిరీష, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావు, మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు, కుడుములు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు రామకోటయ్య, సంక్రాంతి కృష్ణారావు, సద్గురుత్తి కిషోర్‌బాబు, షేక్ కత్తులు మూల్పురి శైలజ, అప్పమ్మ, పొట్టపింజర నర్సింహాం, సర్పంచులు మూల్పురి స్వప్న, చెన్నంరాజు, పురుషోత్తం, రాజు, మొగిలి అప్పారావు, కొమ్మూరి గోపాలరావు, కోట శ్రీనివాసరావు, పాల్గొన్నారు.,

# రాజపక్షేకు పట్టిన గతే కేసిఆర్‌కు పడ్తుంది : బెల్లయ్యనాయక్ గ

నెల్లికుదురు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



నాడు శ్రీలంక అధ్యక్షులు రాజపక్షే పరిపాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడంతో విసుకుచెందిన ప్రజలు రాజపక్షేను దేశం నుండితరిమికొట్టినట్లుగా, రాబోవు రోజుల్లో కేసిఆర్ పాలనలో విసుకుచెందిన ప్రజలు కేసిఆర్ కుటుంబాన్ని రాజపక్షేను తరిమినట్లుగా తెలంగాణ ప్రజలు తరిమే రోజులు త్వరలోనే రానున్నాయని ఆల్ ఇండియా ఆదివాసుల ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయిపాపన్న వర్థంతిని పురస్కరించుకుని, బస్టాండ్ సమీపంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....సర్వాయి పాపన్న బహుజనుల రాజ్యాధికోసం కృషిచేసిన మహనీయుడన్నారు. కొన్ని ఏండ్ల సంవత్సరాల క్రితమే బహుజనులకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చి గోల్కొండ కోటపైన బహుజన జెండాను ఎగరవేసిన గొప్ప బహుజనుల ఆదర్శ నాయకుడన్నారు.ఎంతో మంది రాజులు వలన వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తే సర్దార్ పాపన్న గౌడ్ మాత్రం స్వయంగా ఒక సంస్థను ఏర్పాటు చేసుకుని స్వయం పరిపాలన సాగించిన మొట్టమొదటి తెలంగాణ వీరుడన్నారు.పన్నెండు మందితో మొదలైన గెరిల్లా ఉద్యమం 18లక్షలకు చేరుకొని ఆనాటి ఔరంగజేబ్ మొఘల్ సామ్రాజ్యాన్ని కుప్పకూల్చిన బహుజన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎచ్ వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ ఎచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటీసి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, నాయకులు మౌనేందర్, గడ్డం అరుణ్‌కుమార్,మల్లేష్, చట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు లేగదూడెల పంపిణీ : మహేష్ ఆగర్వాల్

నర్సింహులపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



నిరుపేదలకు లేగదూడెలను పంపిణీ చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ అన్నారు. ఆదివారం మండలానికి చెందిన శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో మండలంలోని రూప్లా తండా గ్రామపంచాయతీ శివారు మద్దు తండాకు చెందిన పదిమంది రైతులకు ఇరువై లేగదూడలను ఉచితంగా ఆగర్వాల్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....రైతులు లేగదూడలను పెంపకం చేసుకోవడం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గి, సేంద్రీయ ఎరువుల వాడకం చేసుకోవచ్చునన్నారు. దీనితో కలుషితం లేని పంటలను రైతులు పండించి పలువురికి కలుషితం లేని ఆహార పదార్థాలను అందచేయాలని, దీనికితోడు రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి పెరిగి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారన్నారు.అందుకే రైతులకు లేగదూడలను ప ంపిణీ చేయడంతో రైతులకు వాటినుండి వచ్చే మూత్రము,పేడ,గడ్డివంటి వాటితో సేంద్రీయ ఎరువు తయారై,ఈ ఎరువును వాడుకోవడం వలన రైతులకు రసాయన ఎరువుల వినియోగం తగ్గి,రైతులు ఆర్థికంగా బలపడాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు కములేకర అరవింద్, సూపిరిన్‌డెంట్ దుర్గం రోజా, గ్రామసర్పంచ్ లక్ష్మిలక్ష్మణ్‌నాయక్, గోశాల ప్రతినిధులు సుధాకర్ నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నేటి నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్షలను కోదాడ డివిజన్ పరిధిలో 17 సెంటర్లలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. కోదాడలో 10 పరీక్షా కేంద్రాల్లో 2194 మంది విద్యార్థులు, అనంతగిరి మండలంలోని త్రిపురవరం పరీక్షా కేంద్రంలో 109 మంది, చిలుకూరు మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో 398 మంది, మునగాల మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో 299 మంది, నడిగూడెం మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో 330 మంది విద్యార్థులు మొత్తం 3330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నందున విద్యార్థులు పరీక్షా సమయం ప్రారంభానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా సమయం తరువాత ఐదు నిమిషాల వరకు లోపలికి అనుమతి ఉంటుందని, ఐదు నిమిషాలు దాటితే లోపలికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్దే సిఎం కేసిఆర్ లక్ష్యం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



గ్రామల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకెళ్తున్నారని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మండలజెడ్పిటిసి బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో రూ.70లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో డివిజన్‌కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ది పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్‌రెడ్డి, ఎంపిటిసి పల్లె దేవమ్మ, ఉపసర్పంచ్ గజ్జి రామమూర్తి, మండలపార్టీ ఉపాధ్యక్షులు మొగిలి మల్లేష్, పట్టణ సోషల్‌మీడియా అధ్యక్షుడు ఎర్ర రాజు, గ్రామపార్టీ ప్రధానకార్యదర్శి ఆవుల ఉపేందర్, గోనె శ్రీను, రచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికి బిజెపి పోస్టర్ ఆవిష్కరణ

కోదాడ రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం పల్లె పల్లెకు ఓబీసీ - ఇ ంటింటికి బిజెపి కార్యక్రమ పోస్టర్లను ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబల్ల నరేష్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ ఓబీసీల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడంలో బీసీల పాత్రను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లి కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ, మునగాల శ్రీనివాస్, కోడేటి లక్ష్మణ్, రౌతు కళ్యాణ్, పోలా సురేష్, యరగాని రాధాకృష్ణ, కొండ్లె రవీందర్, ఇంటి రవి, దళిత మోర్చా నాయకులు వంగాల పిచ్చయ్య, పున్న వీరబాబు, నేర్నకంటి పవన్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్ల నిర్మాణంపై విచారణ చేపట్టాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరి చేసిన 25 డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిలిపివేసిన కాంట్రాక్టర్‌పై విచారణ చేపట్టి తక్షణమే ఇండ్ల నిర్మాణం పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోల బిక్షం, పెరుమాండ్ల శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ తాళ్ళ ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల శంకర్ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల యాకయ్యలు ఆరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....గ్రామంలోని పేదలకోసం ప్రభుత్వం మంజూరి చేసిన 25 ఇండ్లన్నీ కేవలం పిల్లర్ దశ వరకే నిర్మాణం చేసి కాంట్రాక్టర్ వదిలేసివెళ్ళిపోయారన్నారు.ఈ ఇండ్లకు గ్రామంలో గ్రామసభ పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా, అదేమీ లేకుండా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నిరుపేదలైన బిసిలను విస్మరించి కేవలం సర్పంచ్ బంధువులకు, డబ్బులు ఇచ్చిన ఎస్సీలకు మాత్రమే కేటాయించి, ఎస్సీలకు కూడ పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదన్నారు. ఇండ్ల విషయంపై సంబంధిత ఐటిడిఏ ఏఈ, డిఈలకు సమస్యను విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేయించి ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల యాకయ్య, తాళ్ళ యాకన్న, పిడుగు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి పుష్పగుచ్ఛం అందచేత

నెల్లికుదురు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కనుతుల క్రాంతి కిరణ్‌ను ఆదివారం మండలంలోని ధర్మతండ సర్పంచ్ బుజ్జివెంకన్న దంపతులు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి,శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

మునగాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని జగన్నాథపురంలో సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి అశోక్, బండారు అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు విద్యాభి వృద్ధికి తోడ్పడి చైతన్యవంతులుగా తీసుకురావడానికి కృషి చేసినట్లయితే సంపూర్ణ అక్షరాస్యతతో పాటు బడి ఈడు పిల్లలు బడిలో చేరడం, విద్యా ర్థులకు సమయానుకూలంగా పాఠ్య పుస్తకాలు అందదానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్, రేస్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ప్రధానో పాధ్యాయులు రామ్మోహన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజన్న, జిల్లా అధ్యక్షులు ఎం.రామస్వామి**



కమాన్‌పూర్, ప్రభాతవార్త.
మున్నూరు కాపులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజన్న, జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి అన్నారు. ఆదివారం రామగిరి మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో గల సాయిరాం గార్డెన్‌లో మున్నూరు కాపు మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు రామగిరి మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కుడిది చలం, ప్రధాన కార్యదర్శిగా లింగం రమేష్, ఉపాధ్యక్షులుగా కుడిది వేణు, దుద్దిళ్ల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిందం రమేష్, జాయింట్ సెక్రటరీగా తోట కుమార్, లక్కాకుల సంజీవ్, కోశాధికారిగా కుల్లా రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా తోట చంద్రయ్య, కొమ్ము నాగన్న, మండల యువజన కమిటీ అధ్యక్షులుగా కొప్పుల సునీల్, ప్రధాన కార్యదర్శిగా కాసెట్టి మనోజ్, ఉపాధ్యక్షులుగా బండి మహేందర్, బర్ల నరేందర్, జాయింట్ సెక్రటరీగా కామ సంతోష్, కడారి సురేందర్, రైతు విభాగ కమిటీ మండల అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా రౌతు సత్తన్న, ఉపాధ్యక్షులుగా ఇమ్మిడిశెట్టి రాయమల్లు, సెక్రటరీగా అయిందాల రమేష్, మండల వాణిజ్య కమిటీ అధ్యక్షులుగా ఆకుల నారాయణ, కార్యదర్శిగా పుప్పాల గట్టయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల శ్రీనివాస్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆకుల కిరణ్, శంకేసీ రవీందర్, అయిలి శ్రీనివాస్, పుల్లల కిరణ్, గాజుల ప్రసాద్, మైదం జయన్న, కామ శ్రీనివాస్, ఐలి మధు, ఏలువాక ఓదెలు, కొండ శ్రీనివాస్, బాకం రాజేశం, చిందం సమ్మయ్య, చిట్యాల యాకుబ్, చిందం రామయ్య, తోట శంకర్, కొట్టె సందీప్, రౌత శివ, అనిల్, క్రిష్ణమూర్తి, సురేష్, వెంకటేష్, రేండ్ల శ్రీనివాస్, వెంకటస్వామి తదితరులున్నారు.

# స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన పట్టణ ప్రజలు



ముస్తాబాద్, ప్రభాతవార్త :
ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడంతో ముస్తాబాద్ పట్టణ బంద్‌కు బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. దాంతో మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు బంద్‌ను పర్యవేక్షించారు. ఆదివారం వారసంత ఉండడంతో మధ్యాహ్నం వరకు వ్యాపార వాణిజ్య వర్గాల వారు స్వచ్ఛంద బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, బిజెవైయం ప్రధాన కార్యదర్శి పెంజర్ల కల్యాణ్ యాదవ్ అరెస్ట్‌కు నిరసనగా పట్టణ బంద్ ప్రజల మద్దతుతో ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ మాట్లాడుతూ ప్రజల కోసం రాజకీయ నాయకులు చేసుకునే విమర్శలు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలని ఎదుటి వారిని కించపరిచే విధంగా చర్యలు చేస్తే అందుకు అనుగుణంగా ప్రతి చర్యలు ఉంటాయని గమనించి మెదలుకోవాలని హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తొలగించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండల కేంద్రంలోని వాగు సరిహద్దులోని వైకుంఠదామం వద్ద గల డంపింగ్ యార్డును వేరే చోటికి మార్చాలని గ్రామ సేవా సమితి ఆదివారం డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు మూలంగా వైకుంఠదామం వద్ద చాలా దుర్గందం వాసన వస్తుందన్నారు. ఎవరైనా మరణించి తీసుకెళ్లాలన్నా చాలా ఇబ ్బందులు తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మ అనంతరం మూడవ రోజు కార్యక్రమం చేయాలన్నా అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. స్నానాలు చేయాలన్నా కూడా డంపింగ్ యార్డు దుర్గందంలో ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. డంపింగ్ యార్డు వేరే చోటికి మార్చాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షుడు మేకార్తి శ్రీనివాస్, మోచే నారాయణ, వంగపల్లి శంకర్, జెల్ల బూదయ్య, సిరిపురం రవి, డిటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా పిడుగు క్రిష్ణ ముదిరాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త.
బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్‌గా పిడుగు క్రిష్ణ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు గోదావరిఖని గౌతమీనగర్‌లో ఆయనకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ శాలువా కప్పి, స్వీట్ తినిపించి సన్మానించి అభినందించారు. అదేవిధంగా నియమితులైన పిడుగు క్రిష్ణకు నాయకులు కర్రావుల డేవిడ్ రాజ్, మామిడి వీరేశం, బుంగ మహేష్ అభినందనలు తెలిపారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- నేడే 10వ తరగతి పరీక్షలు**



గంభీరావుపేట, ప్రభాతవార్త :
గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలకు గాను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలతో పాటు లింగన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బాలుర పరీక్షా కేంద్రం సూపరిండెంట్ చంటి గంగారాం తెలిపారు. బాలికల మరియు లింగన్నపేట పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లుగా బాల ఎల్లయ్య, లింగారెడ్డిలు వ్యవహరించనున్నారు. మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలలో 400 మంది విద్యార్థులు లింగన్నపేట పరీక్షా కేంద్రంలో 145 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో విద్యార్థులకు మంచినీటి మరియు విద్యుత్ సౌకర్యం కల్పించారు. విద్యార్థులకు పరీక్ష పత్రాలు ఇచ్చే సమయం మరియు పరీక్ష పూర్తయిన అనంతరం పరీక్ష పత్రాలు ప్యాక్ చేసే సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లుగా పరీక్షా కేంద్రం సూపరిండెంట్ గంగారాం ఈ సందర్భంగా తెలిపారు.

## రాజ్యాధికారం ఎవరి అబ్బ సొత్తు కాదు

రాయికల్, ప్రభాతవార్త :
రాజ్యాధికారం ఎవరి అబ్బ సొత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో సర్దార్ పాపన్నగౌడ్ 313వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. ఆనాటి రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగిర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడని, దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడని అన్నారు. వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి, ఏడున్నర తెలుగు నెలల పాటు పరిపాలించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా ఆగస్టు 18 జయంతిని, ఏప్రిల్ 2 వర్ధంతిని అధికారికంగా జరిపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలి మల్లయ్య, మాజీ సర్పంచు బొలిశెట్టి గంగారాం, గౌడ సంఘం నాయకులు దిండిగాల రామస్వామిగౌడ్, సుందరగిరి మురళీగౌడ్, దిండిగాల జగన్‌గౌడ్, దిండిగాల రాజుగౌడ్, నాయకులు సోమ వెంకటేష్, నీలి మధు, నీలి మహేష్, సోమ శ్రీనివాస్, నీలి మహేందర్, చెదలు రమేష్, బాబు, గాజం నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ, సహాయం



కమాన్‌పూర్, ప్రభాతవార్త.
మండల కేంద్రంలోని రామ్‌నగర్‌కు చెందిన కల్వల రమేష్, బాపూజీనగర్‌కు చెందిన పిడుగు అర్జున్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కొకుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, బోనాల మల్లయ్య, వార్డ్ మెంబర్ జంగపల్లి లక్ష్మణ్, బోనాల సత్యం, వెంగలి రాజయ్య, చిప్పకుర్తి అరవింద్, చిప్పకుర్తి అరుణ , చెన్నోజు చంద్రశేఖర్, సిహెచ్.శ్రీనివాస్, కె.ప్రసాద్, కె.నర్సింగ్, సిహెచ్.చందు, రాధారపు లింగయ్య తదితరులున్నారు.

## దళితుల బతుకుల్లో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్



గోదావరిఖని, ప్రభాతవార్త.
దళితుల బతుకుల్లో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆమ్ ఆద్మీ పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు సహకారంతో గోదావరిఖనిలోని జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో, ద్వారకానగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు పెన్నులు, నోట్‌బుక్కులు, స్వీట్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ మాదాసు రామ్మూర్తి, వడ్డెపల్లి శంకర్, అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, కమిటీ కో ఆర్డినేటర్ మైస రాజేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, కమిటీ కోకన్వీనర్ కాంపల్లి సతీష్, అందె సదానందం, రాసపల్లి రవికుమార్‌తోపాటు తదితరులున్నారు.

# మనస్పర్థలు వీడి బీఆర్ఎస్ పార్టీకోసం పనిచేయాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**మరిపెడ, ఏప్రిల్02, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బీఆర్ఎస్ పార్టీలో నాయకుల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు విడనాడి పార్టీకోసం ఒ సైనికుల్లా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంఓన్‌హాల్లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మానుకోట ఎంపి మాలోతు కవితలు హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఎనిమిదేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. బీజేపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజీల్, నిత్యవసర సరకుల ధరలపై ప్రజలకు వివరించారు. కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని ప్రజా ఉపయోగకర పథకాలను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు, ఇవ్వని హామీలను సైతం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, రైతు కల్లాలు, రైతువేధికలు, మిషన్‌భగీరథ పతకం ద్వారా ఇంటింటికి శుద్ధిచేసిన త్రాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఆసరా పెన్షన్‌ల ద్వారా వృద్ధులకు రూ.2016, వికలాంగులకు రూ.3016 ఇచ్చి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ హిమబిందు, జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారిరవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకలు రామసహాయం రంగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, మాణిక్యం, అచుతరావు, సోసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సేవకు అంకితం కావాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్02, ప్రభాతవార్త**

సమాజహితం కోరే సర్వాయి పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవలకు అంకితం కావాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సర్వాయిపాపన్న వర్ధంతిని బీసీసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపుర్‌లోని గౌడకులంలో నిరుపేద కుటుంబంలో జన్మించి శివభక్తుడిగా పేరుగాంచి కులాలకు అతీతంగా సమాజహితం కోరే సర్దార్ సర్వాయి పాపన్న అందరివాడిగా గుర్తింపబడ్డాడన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొంటూ గొప్ప పోరాటయోధునిగా పెరొందారన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న తరుణంలో తురుష్క ఆగడాలను సహించలేక గెరిల్లా సైన్యాన్ని సమకూర్చుకొని తురుష్కులపై 1687 నుండి 1724వరకు తిరుగుబాటు చేసి దాడులను అరికట్టాడని గుర్తుచేశారు. గోల్కొండ కోటను కూడా స్వాదీనపరుచుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు రామారావు, నరసింహస్వామి, శ్రీనివాస్, జిల్లా సంక్షేమ హాస్టల్ సంఘం జిల్లా సెక్రటరి అర్జున్, బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండగాని వేణు, కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షుడు యమగాని వెంకన్న, సభ్యులు గౌని వెంకన్న, గౌడకులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు ఒత్తిళ్లకు లోనుకాకుడదు

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్02, ప్రభాతవార్త**



పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. నేటి నుండి ఈ నెల 13వరకు పరీక్షలు వ్రాసే విద్యార్థులు ముందుగా తమ మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. చదివిన దానిని మననం చేసుకుంటూ ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. విద్యార్థులు తొందరపడకుండా నిదానంగా ఆలోచిస్తూ పరీక్షలను ప్రశాంతంగా వ్రాయాలని కోరుతూ వారికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

# సర్వాయిపాపన్న జీవితం ఆదర్శప్రాయం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

రజాకర్లపై తిరుగుబాటు చేసి అనేకమంది ప్రజలను నిజాం పాలననుండి విముక్తిచేసిన మహనీయుడు సర్వార్‌సర్వాయి పాపన్న అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం డివిజన్‌కేంద్రంలో ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సాధరణ కల్లుగీత కార్మికుడైన సర్వాయి పాపన్న కేవలం 12మందితో ఒక గుంపును తయారుచేసి నాటి నిజాం రజాకార్లపై తిరుగుబావుట ఎగురవేసి 12వేల మంది సైన్యాన్ని తయారుచేసిన యొధుడు సర్వాయిపాపన్న అని కొనియాడారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. హైద్రబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో భవనాన్ని నిర్మిస్తుందని, పాపన్నపేరును తెలంగాణలో చిరస్థాయిగా నిలిచేవిధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, నాగపురి అశోక్‌గౌడ్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, వెంకటనారాయణగౌడ్, ఐలయ్యగౌడ్, ముత్తిలింగంగౌడ్, గౌడసంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలే నా బలగం

## బలగం సినిమా ప్రతి కుటుంబం చూడాల్సిందే

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

సమాజంలో కుటుంబంలోనే కొడుకులు గాని, కూతుర్లు గాని తల్లిదండ్రులను, తొబుట్టువులను ప్రేమానురాగాలతో చూడలేని ఈ కాలంలో బలగం సినిమా ఒక గొప్ప కటుంబ నేపథ్యంతో తీయడం పలువురిని కనివిప్పు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని వెంకటేశ్వర థియెటర్‌లో ప్రజలు, కొంతమంది అనాథపిల్లలతో కలసి బలగం సినిమా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బలగం సినిమా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించిందన్నారు. ప్రపంచంలో ప్రేమానురాగాలు, అనుబంధాలను అద్భుతంగా చిత్రీకరించిన సినిమా బలగం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇంతగొప్ప సినిమా తీసిన నటులంతా మన తెలంగాణ వారుకావడం ఎంతో సంతోషకరం అన్నారు. అనంతరం చిత్రయూనిట్‌బృందం అక్కడకు రాగా వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కాగా అనంతరం మండలంలోని అమ్మాపురంకు చెందిన గట్టు నవీన్‌కుమార్ దర్శకత్వంలో నిర్మితమైన శరపంజరం సినిమా యూనిట్ మంత్రిని కలిసి ఈ నెల 6న రామానాయుడు స్టూడియోలో ప్రత్యేకంగా వేస్తున్న ప్రివ్యూషో చూడడానికి రావల్సిందిగా మంత్రి ఎర్రబెల్లిని ఆహ్వానించారు.

# చెట్టును ఢీకొన్న ఆటో డ్రైవర్ మృతి

**తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

ప్రమాధవశాత్తు డివిజన్‌కేంద్రంలోని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చే ప్రధానరహదారి పక్కనే ఉన్న చెట్టుకు గూడ్స్ ఆటో ఢీకొన్న సంఘటన ఆదివారం పట్టణంలో చొటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా మిర్యాల గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వర్లు(35) గూడ్స్ నడుపుతున్న క్రమంలో చెట్టుకు ఢీకొనగా అందులో ఇరుక్కొని ఇబ్బందులు పడుతుండగా స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సతీష్ వెంకటేశ్వర్లను చికిత్సనిమిత్తం ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ మృతిచెందాడని ఎస్సై తెలిపారు. మృతునికి బార్య రజిత, కుమారుడు ఉన్నారు.



# ప్లాట్ల క్రమబద్దీకరణకు దరఖాస్తు గడువు పెంపు

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జీవో 58,59 కింద నిరభ్యంతర ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు ఈనెల 30వ తేదీవరకు మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో 58, 59ల కింద ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న నివాసిత ప్లాట్లక్రమబద్ధీకరణకు ఇప్పటివరకు 2014, జూన్ 2 కటాఫ్ తేదీ ఉండగా దానిని ఇప్పుడు 2020, జూన్ 2వరకు పొడిగిస్తూ ప్రభుత్వం గత మార్చి 17న జీవో 29ని జారీచేసిందని తెలిపారు. ప్లాట్ల క్రమబద్ధీకరణకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈసందర్భంగా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# విధినిర్వహణలో భాగమే నాకర్తవ్యం

## పాలాభిషేకాలు చేసి నన్ను దూరం చేయొద్దూ

## సామాన్యులకు అన్యాయం జరిగితే సహంచలేను

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎప్రిల్ 02:**



నా ఉధ్యోగ నిర్వహణలో భాగంగానే భూతగాదాలు పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేస్తున్నానని పాలాభిషేకాలు చేసి నన్ను దూరంగా చూడొద్దని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టిన నుండి భూకబ్జాలు ఇతరత్రా సమశ్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. న్యాయం పొందిన బాధితులు అభిమాననంతో నా చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సరైన పద్దతి కాదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భాదితులకు పేదలకు న్యాయం చేయడంతో పాటు వారికి వెన్నంటే ఉండడం నా కర్తవ్యం అన్నారు. నిరంతరం శాంతి భధ్రతలు కాపాడడంతో పాటు ప్రజలకు సమన్యాయం చేయడం భాధ్యతగా భావిస్తున్నాను. భాధితుల పిర్యాదు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు సహచర సిబ్బంది, సహాకారంతో భాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.